రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
ప్రజా TV
PRAJA TELEVISION
The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

Bhavani Publication Trust
APTEL/2001/5268
https://prajatheerpudaily.com


# ప్రజాతీర్పు

The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

సంపుటి : 24 | సంచిక : 359 | హైదరాబాద్ | గురువారం 12 డిసెంబర్ 2024 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

## రిమోట్ కంట్రోల్ జన్యు చికిత్సతో క్యాన్సర్‌కు చెక్



3

## 2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్‌స్టేషన్.. ప్రకటించిన కేంద్రమంత్రి జితేంద్ర సింగ్..!



3

## కాబోయే కోడలికి కీలక పదవి అప్పగించిన ట్రంప్





## రాహుల్ గాంధీకి కేటీఆర్ బహిరంగ లేఖ

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

చేతి గుర్తుకు ఓటేస్తే చేతగానీ ముఖ్యమంత్రిని తెలంగాణపై రుద్దారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శిస్తూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి బహిరంగ లేఖ రాశారు. ఆ లేఖలో.. కాంగ్రెస్ సర్కార్ వల్ల అన్నదాతల నుంచి ఆడబిడ్డల దాకా ప్రతివర్గం అరిగోస పడుతోందని అన్నారు. ప్రగతి పథంలో పరుగులు పెట్టిన రాష్ట్రం అధోగతి పాలవుతుంటే తెలంగాణ వైపు కన్నెత్తి చూడని మీ తీరును చూసి నాలుగు కోట్ల ప్రజలు నిత్యం రగిలిపోతున్నారని మండిపడ్డారు. సీఎం ఢిల్లీకి పంపించే మూటలపై మీకున్న శ్రద్ధ.. ప్రజలకు మీరిచ్చిన మాటలపై శ్రద్ధ లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ఏ పేజి తిప్పి చూసినా.. మోసం మీ నైజం.. అవినీతి మీ ఎజెండా, నియంతృత్వం మీ విధానమని అడుగడుగునా కనిపిస్తోందని

- మిగతా 2వ పేజీలో

# అదానీ లంచాలపై చర్చించాలి

## జాతీయ జెండాలతో ప్రతిపక్షాల వినూత్న నిరసన

**పార్లమెంటు ఆవరణలో బీజేపీ నేతలకు త్రివర్ణ పతాకం, గులాబీలు అందజేత**

**సభను సజావుగా నడపండి : లోక్‌సభ స్పీకర్‌కు రాహుల్ గాంధీ వినతి**

**రైల్వే సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం**

(ప్రజాతీర్పు ప్రతినిధి, ఢిల్లీ)

పార్లమెంటు సమావేశాల్లో అదానీ ముడుపుల వ్యవహారంతోపాటు పలు అంశాలపై ప్రతిపక్షాలు చర్చకు పట్టుబట్టాయి. దీంతో ప్రతిపక్ష సభ్యులకు, బీజేపీకి మధ్య ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. మరోవైపు పార్లమెంటు ఆవరణలో కాంగ్రెస్ నేతలు 'అదానీ' అంశంపై చర్చ జరపాలంటూ వినూత్న రీతిలో ఆందోళనలు కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం పార్లమెంటు ఆవరణలో నిలబడి సభలకు హాజరవుతున్న బీజేపీ నేతలకు త్రివర్ణ పతాకం, గులాబీలు అందించారు. ఆ సమయంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అక్కడకు రావడంతో రాహుల్‌గాంధీ వేగంగా వెళ్లి ఆయన చేతికి త్రివర్ణ పతాకం, గులాబీ అందజేశారు. అయితే రక్షణ మంత్రికి రాహుల్ గాంధీ గులాబీ ఇవ్వడం పట్ల అందరూ ఆసక్తిగా వీక్షించారు. కాగా జాతీయ జెండా, గులాబీలతో నిరసన తెలపడంపై



ప్రతిపక్ష నేతలు వివరణ ఇచ్చారు. ఇతర విషయాల కంటే దేశం చాలా ముఖ్యమైనదని బీజేపీ నేతలకు తెలియజెప్పేందుకే వారికి జాతీయ జెండాలు ఇచ్చినట్టు తెలిపారు. 'అదానీ' అంశంపై పార్లమెంటులో చర్చకు కాంగ్రెస్ పట్టుబడుతుండగా, కాంగ్రెస్–సోరోస్ సంబంధాలను బీజేపీ తీసుకొస్తోంది. దీంతో సభా కార్యక్రమాలు సజావుగా ముందుకు సాగడం లేదు. ఉభయ సభలూ వాయిదాల పర్వం తొక్కాయి.

### ప్రతిపక్షాల ఆందోళనల నడుమే రైల్వే సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

ప్రతిపక్షాల ఆందోళనల నడుమే లోక్‌సభలో రైల్వే సవరణ బిల్లు మూజువాణి ఓటుతో ఆమోదం పొందింది. ఈ ఏడాది ఆగస్టు 9న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా రైల్వే సవరణ

- మిగతా 2వ పేజీలో

## రేవంత్ రెడ్డి ఏ రోజూ 'జై తెలంగాణ' అనలేదు.. హరీశ్‌రావు



(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంది అని మాజీ మంత్రి హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డి చరిత్రలో ఏ రోజు జై తెలంగాణ అనలేదు ఉద్యమంలో పాల్గొనలేదు అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. సంగారెడ్డిలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. డిసెంబర్ 9న తెలంగాణ ఏర్పాటు ప్రకటన వచ్చిందంటే

- మిగతా 2వ పేజీలో

## కుటుంబ వివాదంపై స్పందించిన మంచు విష్ణు



(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

ప్రముఖ సినీ నటుడు మంచు మోహన్ బాబు.. అతడి కుమారుడు మంచు మనోజ్‌ల మధ్య గొడవ జరుగుతున్న విషయం తెలిసిందే. కుటుంబ వివాదం నేపథ్యంలో ప్రస్తుతం మోహన్ బాబు ఇంటి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. అయితే ఈ విషయంపై తాజాగా మోహన్ బాబు పెద్ద కొడుకు మంచు విష్ణు స్పందించాడు. ప్రతి ఇంట్లోనూ సమస్యలు ఉంటాయి. ఆ సమస్యలు పరిష్కారం అవ్వాలని పెద్దలు కోరుకుంటారు. ఈ విషయంలో ఎవరో ఒకరు తగ్గుతారు అనేది ఒక హోప్ ఉంది. ఈ విషయంపై మాట్లాడటానికి చాలా ఎమోషనల్ అవుతున్నాను. మా నాన్న ఏదైనా తప్పు చేసి ఉంటే అది మమ్మల్ని విపరీతంగా ప్రేమించడం. నేను మీడియా మిత్రులకు ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నా. ఈ విషయాన్ని సెన్సేషన్ చేయకండి. ప్రజల్లో మాకు గుర్తింపు ఉంది. ప్రజల్లోకి తీసుకువెళ్లడం కరెక్టే కానీ కొంతమంది వారి లిమిట్స్ దాటి వ్యవహరిస్తున్నారు. దీని వలన మా అమ్మ ఆస్పత్రిలో చేరింది. ఇంటికి పెద్ద కొడుకుగా నేను చాలా బాధపడుతున్నా. నిన్న జరిగిన ఘర్షణలో మా నాన్నకు కూడా గాయాలు అయ్యాయి. నేను కన్నప్ప పోస్ట్ ప్రోడక్షన్ వర్క్ కోసం అమెరికాలో ఉన్నప్పుడు ఇంట్లో గొడవ జరుగుతుందని నాకు ఫోన్ వచ్చింది. ఈ విషయం తెలియగానే అన్నీ ఆపుకోని వచ్చేశాను. కుటుంబం ఇంపార్టెంట్. నిన్న మార్నింగ్ ఇక్కడికి వచ్చాను. నేను లేని మూడు నాలుగు రోజుల్లో ఇంత జరిగింది. నిన్న జర్గిగిన

- మిగతా 2వ పేజీలో



### జర్నలిస్టులపై మోహన్ బాబుపై దాడిని ఖండిస్తూ

# నిరసన ర్యాలీ

(ప్రజాతీర్పు ప్రతినిధి, వేములవాడ)

వేములవాడ (ప్రెస్ క్లబ్, ఐజేయు) ఆధ్వర్యంలో సినీ నటుడు మోహన్ బాబు టి వి 9 జర్నలిస్టులపై చేసిన దాడిని ఖండిస్తూ బుధవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక ప్రెస్ క్లబ్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు సాగింది. అనంతరం తహసిల్దార్ మహేష్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్టపాక లక్ష్మణ్ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల రక్షణకు ప్రతిఒక్కరూ కట్టుబడి ఉండాలని, వారికి న్యాయం జరిగేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా వేములవాడ ప్రెస్ క్లబ్ మాట్లాడుతూ, "ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగవ స్థంభం. జర్నలిస్టులపై జరిగే దాడులు స్వేచ్ఛాయుత పాత్రికేయాన్ని దెబ్బతీస్తాయని ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలి" అని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో వేములవాడ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు, పాల్గొన్నారు. వారు మోహన్ బాబు వెంటనే జర్నలిస్టులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన జర్నలిస్టుల మధ్య భయాందోళనలు సృష్టించిన నేపథ్యంలో ప్రెస్ క్లబ్ ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇకపై జర్నలిస్టులపై దాడులను నిరోధించేందుకు కఠినమైన చట్టాలను అమలు చేయాలని ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్టపాక లక్ష్మణ్, ఉపాధ్యక్షులు తాళ్లపల్లి ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి నూగురి మహేష్, సంయుక్త కార్యదర్శి దూలం సంపత్, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు హింగే శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ సభ్యులు మ్యాన శ్రీనివాస్, బుజ్జన్న, పంపరి శంకర్, పారు వెల్లి శ్రీనివాస్, కలీం పాష, సాయిబాబా, తూప్ కారీ శ్రీనివాస్, పరశురాములు, కొక్కుల శ్రీనివాస్, బావండ్ల బాబు, ఖాజా నయిమోద్దీన్, మన్నాన్, జోగ్రిగల రవీందర్, ప్రెస్ క్లబ్ సభ్యులు ఉన్నారు.

## ఏటీఎం నుంచి పీఎఫ్ విత్‌డ్రా!

**జనవరి నుంచి అందుబాటులోకి కొత్త విధానం**

**కార్మిక శాఖ కార్యదర్శి సుమిత దావ్రా ప్రకటన**

న్యూఢిల్లీ, డిసెంబర్ 11 : ఈపీఎఫ్ఓ ఖాతాదారులు తమ పీఎఫ్ సొమ్మును తీసుకోవడం ఇక మీదట మరింత సులువు కానుంది. బ్యాంకు అకౌంట్ నుంచి ఏటీఎం ద్వారా డబ్బులు విత్‌డ్రా చేసుకున్నంత సులభంగా ఈపీఎఫ్ఓ ఖాతా నుంచి డబ్బులు తీసుకునే

- మిగతా 2వ పేజీలో





## ఏటీఎం నుంచి పీఎఫ్ విత్‌డ్రా!

(మొదటి పేజీ తరువాయి)

వెసులుబాటు రానున్నది. జనవరి నుంచి ఖాతాదారులు పీఎఫ్ డబ్బులను నేరుగా ఏటీఎంల నుంచి విత్‌డ్రా చేసుకునే అవకాశం కల్పించనున్నట్లు కేంద్ర కార్మిక శాఖ కార్యదర్శి సుమిత దావ్రా బుధవారం ప్రకటించారు. ఈ మేరకు తమ ఐటీ వ్యవస్థలను ఆధునీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ఈపీఎఫ్ఓ క్లెయిమ్‌లను చాలా వేగంగా పరిష్కరిస్తున్నామని, ఇప్పుడు మరింత సులువుగా మార్చే దిశగా పని చేస్తున్నట్లు చెప్పారు. క్లెయిమ్‌దారు, లబ్ధిదారులు నేరుగా ఏటీఎంల ద్వారా తమ క్లెయిమ్ డబ్బులను పొందొచ్చని చెప్పారు. అయితే, ఈ కొత్త విధానం ఎలా పని చేస్తుందన్న అంశంపై స్పష్టత రావాల్సి ఉంది. ప్రస్తుతం ఈపీఎఫ్ఓ ఖాతాదారులు ఆన్‌లైన్‌లో క్లెయిమ్ చేసుకున్నాక వారం, పది రోజుల్లో బ్యాంకు ఖాతాలోకి డబ్బులు పడుతున్నాయి. మరి, ఈ కొత్త విధానం ఇందుకు ఏ రకంగా భిన్నంగా ఉంటుందనేది తెలియాల్సి ఉంది.

## కుటుంబ వివాదంపై స్పందించిన మంచు విష్ణు

(మొదటి పేజీ తరువాయి)

ఘటనలో ఒక రిపోర్టర్‌కు గాయలు అయ్యాయి. ఇది అనుకోకుండా జరిగింది. ఉద్దేశపూర్వకంగా ఎవరిని హర్ట్ చేయాలి అనుకోలేదు దయచేసి మా నాన్నపై దుష్ప్రచారాలు చేయొద్దు అంటూ విష్ణు కోరాడు.

## రేవంత్ రెడ్డి ఏ రోజు 'జై తెలంగాణ' అనలేదు.. హరీశ్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

కారణం కేసీఆర్ అని హరీశ్‌రావు తెలిపారు. కానీ ఎవరో దయతో వచ్చిందని సీఎం చెబుతుంటే ఇది తెలంగాణ ఉద్యమం, అమరులను అవమాన పరచడమే అని మండిపడ్డారు. తెలంగాణకి నంబర్ వన్ విలనే కాంగ్రెస్ పార్టీ. 2001లో కేసీఆర్ పార్టీ పెట్టకపోతే తెలంగాణ అనే మాటే లేదు కదా. తెలంగాణ అనే పదం అసెంబ్లీలో ఆనాడు నిషేధించారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలన, 16 ఏళ్ల టీడీపీ పాలనలో తెలంగాణ అనే పదం లేకుండా చేశారని హరీశ్‌రావు గుర్తు చేశారు. కేసీఆర్ కేంద్ర మంత్రిగా ఉండి ఢిల్లీలో 32 రాజకీయ పార్టీలను ఒప్పించి తెలంగాణకు అనుకూలంగా లేఖలు తెప్పించారు. 2004 నుంచి 2009 వరకు మాతో పొత్తు పెట్టుకుని తెలంగాణ ఇవ్వకుండా మోసం చేసిన పార్టీ కాంగ్రెస్. నవంబర్ 29 లేకపోతే డిసెంబర్ 9 ప్రకటన లేదు. డిసెంబర్ 9న తెలంగాణ ప్రకటన లేకపోతే జూన్ 2 లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.



## సోషల్ మీడియా వేధింపులపై రాష్ట్రాలు చర్యలు తీసుకోవచ్చు.. కేంద్రం క్లారిటీ..

సామాజిక మాధ్యమాల్లో మహిళలను వేధించే, అప్రతిష్ట పాలు చేసే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవచ్చని కేంద్రం స్పష్టం చేసింది. సామాజిక మాధ్యమాలను దుర్వినియోగం చేస్తూ ఇతరులను దూషించటం సహా సైబర్ నేరాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవచ్చని కేంద్రం పార్లమెంట్‌లో వెల్లడించింది. ఈ క్రమంలో భారతీయ న్యాయ సంహిత 2023 చట్టం సెక్షన్ 78 ప్రకారం మహిళలను వేధించే వారిపై అప్రతిష్టపాలు చేసే వారిపై కూడా చర్యలు తీసుకోవచ్చు. ఇలాంటి కేసుల విషయంలో సంబంధిత చట్టంలోని సెక్షన్ ప్రకారం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా చర్యలకు ఉపక్రమించవచ్చు. మహిళలు, పిల్లలపై సైబర్ నేరాలు అరికట్టేందుకు కేంద్ర హోంశాఖ కూడా ప్రస్తుతం సైబర్ క్రైమ్ ప్రివెన్షన్ ఎగైనెస్ట్ ఉమెన్ అండ్ చైల్డ్ చిల్డ్రన్ పథకాన్ని అమలు చేస్తోంది. దీని ప్రకారం వ్యక్తుల డేటా, వ్యక్తిగత స్వేచ్ఛ, హక్కులను కాపాడేందుకు డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్టివ్ 2023 కూడా అమలులో ఉంది. టీడీపీ ఎంపీ బైరెడ్డి శబరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా పార్లమెంట్లో కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఈ వివరాలను వెల్లడించింది. అయితే గత కొన్ని సంవత్సరాలుగా సైబర్ సెక్యూరిటీ, ఆన్‌లైన్ మోసాల వంటి కార్యకలాపాలు డిజిటల్ ఇండియాలో ప్రధాన అడ్డంకులుగా మారాయి. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్రం కొత్త ఐటీ రూల్స్‌ని ప్రవేశపెట్టింది. దీంతో సోషల్ మీడియా జవాబుదారీతనం ద్వారా డిజిటల్ ఇండియాలో సమస్యలు పరిష్కరించబడతాయి. ఈ క్రమంలో ఆన్‌లైన్ ట్రోలింగ్, ఆన్‌లైన్ మోసాలపై చర్యలు తీసుకోవచ్చు. ఈ చట్టం ద్వారా సామాజిక, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను మరింత సురక్షితంగా వినియోగించుకోవచ్చు. కొత్త ఐటి చట్టం ప్రకారం సోషల్ మీడియాలో ఏదైనా కేసు వెలుగులోకి వచ్చినప్పుడు, వినియోగదారుల అనుమతి లేకుండా ఏదైనా పోస్ట్ చేసినట్లయితే లేదా ప్రయత్నించినట్లయితే అది ఆయన ఇమేజ్‌కి హాని కలిగించేలా మారుతుంది. ఈ ఫిర్యాదును నేరుగా సంబంధిత ప్లాట్‌ఫారమ్‌కు పంపవచ్చు. ఆ క్రమంలో జవాబుదారీతనంగా సమస్య పరిష్కరిస్తారు. లేదంటే వెంటనే కేంద్ర ప్రభుత్వానికి ఆయా సమస్యకు సంబంధించి సైబర్ నిపుణులకు ఫోన్ లేదా మెయిల్ చేయవచ్చు.

## 2,155 కోట్లతో భద్రాచలం, కొవ్వూరు రైల్వేలైన్: కేంద్రం

తెలంగాణలోని భద్రాచలం, ఆంధ్రలోని కొవ్వూరు(119 కి.మీ) మధ్య కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టును మంజూరు చేశామని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. రూ.2,155 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టును నిర్మించనున్నట్లు తెలిపారు. లోక్‌సభలో బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అడిగిన ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.


# అదానీ లంచాలపై చర్చించాలి

(మొదటి పేజీ తరువాయి)

బిల్లును రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఆ బిల్లుకు బుధవారం ఆమోదం లభించింది. రైల్వే సవరణ బిల్లు చట్టంగా మారితే రైల్వేల ప్రయివేటీకరణకు దారితీస్తుందని ప్రతిపక్ష పార్టీల ఎంపీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ బిల్లుతో రైల్వేల ప్రయివేటీకరణ జరగదని, రైల్వే బోర్డు పనితీరు మెరుగుపడుతుందని మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు.

**ఆ వ్యాఖ్యలను తొలగించాలి : రాహుల్ గాంధీ**

పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో బీజేపీ ఎంపీలు తనపై చేసిన అవమానకర వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ కోరారు. బుధవారం పార్లమెంట్‌లో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో ఆయన సమావేశమయ్యారు. అనంతరం రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడారు. "నేను స్పీకర్‌తో సమావేశమయ్యా. నాపై చేసిన అవమానకర వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని విజ్ఞప్తి చేశా. ఆ విషయాన్ని పరిశీలిస్తామని ఆయన చెప్పారు. సభ సజావుగా జరగాలన్నదే మా లక్ష్యం. చర్చ జరగాలి. బీజేపీ నాయకులు నాకు వ్యతిరేకంగా ఏమైనా





చెప్పనీయండి. డిసెంబర్ 13న రాజ్యాంగ చర్చ జరగాలని మేము కోరుకుంటున్నాం. వాళ్లు అదానీపై చర్చను కోరుకోవడం లేదు. ఆ విషయాన్ని మేము విడిచిపెట్టం. వాళ్లు మాపై ఆరోపణలు చేసుకోనీయండి, సభ మాత్రం జరగాలి" అని అన్నారు.

**'ద్రోహి' వ్యాఖ్యలపై ప్రియాంక ఫైర్**

రాహుల్ గాంధీని 'ద్రోహి' అంటూ సంబిత్ పాత్రా సంబోధించడాన్ని ప్రియాంకా గాంధీ తప్పుపట్టారు. జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీలను సైతం ద్రోహులని మాట్లాడిన వ్యక్తులు రాహుల్ గాంధీని విడిచిపెడతారని తాము అనుకోలేమని, వాళ్లకు ఇదేమీ కొత్త కాదని అన్నారు. రాహుల్ గాంధీకి అన్నింటి కంటే దేశమే ఎక్కువని, ఆయనను చూసి తాను గర్విస్తున్నానని పేర్కొన్నారు. ఇది సిగ్గుపడాల్సిన విషయమని, ప్రభుత్వమే (పార్లమెంటు కార్యకలాపాలకు) అంతరాయం కలిగించడం నేను మొదటిసారి చూస్తున్నానని తెలిపారు.

# రాహుల్ గాంధీకి కేటీఆర్ బహిరంగ లేఖ

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ అన్నారు. మనసులో విషం తప్ప మెదడులో విషయం లేని సీఎం చేతిలో తెలంగాణ బతుకు ఛిద్రమవుతుంటే ప్రేక్షక పాత్రే వహిస్తారా అని మండిపడ్డారు. ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే అరెస్టులు అన్నట్లుగా సాగుతున్న మీ పాలన తీరు ఎమర్జెన్సీ రోజులను తలపిస్తోందని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింటా నిర్బంధం, సకల రంగాల్లో సంక్షోభమేనని ఈ ఏడాది పాలన రుజువు చేసిందని విమర్శించారు. గత పదేళ్లలో తాము తెలంగాణ పునర్నిర్మాణంపైనే దృష్టి పెట్టాం తప్ప.. పనికిమాలిన ఆలోచనలు చేయలేదని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీని, రాజీవ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు పేర్లు మార్చలేదు, ఇందిరాగాంధీ విగ్రహాల జోలికి వెళ్లలేదు. కానీ మనసులో విషం తప్ప మెదడులో విషయం లేని సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ అస్తిత్వ ఆనవాళ్లను చెరిపేసే దారుణ కుట్రకు తెరలేపాడని మండిపడ్డారు. సీఎం రేవంత్ చేసిన ఈ నీచమైన, కుటిల చర్యలకు ప్రతిస్పందనగా భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ గుర్తులు తెలంగాణలో చెరగడం ఖాయం అని గుర్తుంచుకోవాలని లేఖలో కేటీఆర్ హెచ్చరించారు.

## భారతీయులకు థాయ్‌లాండ్ ఈ-వీసా...వచ్చే నెల నుంచి అమలు



ఇండియన్ పాస్‌పోర్ట్ హోల్డర్స్‌కు థాయ్‌లాండ్ ఈ-వీసా వచ్చే నెల 1 నుంచి అందుబాటులోకి వస్తుంది. ఇండియన్ ట్రావెలర్స్‌కు ప్రస్తుతం ఇస్తున్న 60 రోజుల వీసా మినహాయింపు నిబంధనలు కొనసాగుతాయి. న్యూఢిల్లీలోని ది రాయల్ థాయ్ ఎంబసీ బుధవారం ఓ ప్రకటనలో ఈ వివరాలను తెలిపింది. అన్ని రకాల వీసాలను https://www.thaievisa.go.th వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసి, పొందవచ్చునని పేర్కొంది. వీసా రుసుమును తిరిగి దరఖాస్తుదారుకు ఇవ్వరు. వీసా రుసుమును స్వీకరించినట్లు రసీదును ఇచ్చిన తేదీ నుంచి సుమారు 14 రోజుల్లోగా ప్రాసెసింగ్ పూర్తవుతుంది.

# 'పర్యాటక' కాలుష్యం.. టాప్ 3లో భారత్



న్యూఢిల్లీ, డిసెంబర్ 11 : అంతర్జాతీయ, దేశీయ పర్యాటకం ద్వారా వెలువడుతున్న కాలుష్య ఉద్గారాల్లో.. చైనా, అమెరికా, భారత్ దేశాల వాటా అత్యధికంగా ఉందని తాజా అధ్యయనం ఒకటి వెల్లడించింది.పర్యాటక కాలుష్య ఉద్గారాల్లో ఇవి మొదటి మూడు స్థానాల్లో నిలిచాయని 'క్వీన్స్‌లాండ్ వర్సిటీ' పరిశోధకులు లెక్కగట్టారు. 2009 నుంచి 2019 వరకు పదేండ్లలో 175 దేశాల దేశీయ, అంతర్జాతీయ పర్యాటకం వల్ల గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాల్లో పెరుగుదలను అంచనావేశారు. చైనాలో ఏటా పెరుగుతున్న (17శాతం) దేశీయ పర్యాటకం కారణంగా కాలుష్య ఉద్గారాలు 0.4 గిగాటన్నులు పెరిగిందని, అమెరికా వల్ల 0.2 గిగాటన్నులు, భారత్ వల్ల 0.1 గిగాటన్నులు కాలుష్యం భూ వాతావరణంలోకి చేరిందని అధ్యయనం తెలిపింది. పదేండ్లలో పర్యాటకం వల్ల కాలుష్య ఉద్గారాల విడుదల 3.7 నుంచి 5.2 గిగాటన్నులకు చేరుకుంది.

## హిందువులపై దాడులు నిజమే..




బంగ్లాలో హిందువులపై జరుగుతున్న దాడులపై ఇన్నాళ్లూ బుకాయిస్తూ వచ్చిన బంగ్లాదేశ్ ఎట్టకేలకు దానిపై యూటర్న్ తీసుకుంది. హిందువులపై దాడులు నిజమేనని అంగీకరించింది. ప్రధాని హసీనా ఆగస్టులో పదవీచ్యుతురాలైన తర్వాత దేశంలో మైనారిటీలపై ముఖ్యంగా హిందువులపై అక్టోబర్ 22 వరకు 88 మతపరమైన హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయని బంగ్లాదేశ్ అధికారికంగా ప్రకటించింది. ఈ అల్లర్లకు సంబంధించి 70 మందిని అరెస్ట్ చేసినట్టు మహ్మద్ యూనిస్ ఆపద్ధర్మ ప్రభుత్వ ప్రెస్ కార్యదర్శి షఫీకుల్ ఆలమ్ తెలిపారు.

# బీజేపీ ఎంపీల వ్యాఖ్యలను తొలగించండి

## లోక్‌సభ స్పీకర్‌కు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విజ్ఞప్తి

కాంగ్రెస్– సోరోస్ అంశంలో తనని అవమానించేలా బీజేపీ ఎంపీలు సభలో చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత, ఎంపీ రాహుల్ గాంధీ లోక్‌సభ స్పీకర్‌ను కోరారు. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను బుధవారం స్వయంగా కలిసిన రాహుల్ గాంధీ.. సభ సజావుగా జరిగేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాహుల్ గాంధీకి హంగేరికి చెందిన బిలియనీర్ జార్జి సోరోసకు సంబంధాలు ఉన్నాయని బీజేపీ ఎంపీలు నిషికాంత్ దూబే, సంబిత్ పాత్రా డిసెంబరు 5న ఆరోపించారు. ఆ మరుసటి రోజున నిషికాంత్ దూబే లోక్‌సభలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ హస్తం సోరోస్ చేతిలో ఉందని, అమెరికా ప్రభుత్వం, జార్జి సోరోస్ ఇచ్చే నిధులతో పని చేసే ఓసీసీఆర్‌పీ(ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్టు)తో కాంగ్రెసకు సంబంధాలు ఉన్నాయని ఆరోపించారు. భారత్ జోడో యాత్ర కోసం రాహుల్ గాంధీ.. సోరోస్ దగ్గర డబ్బు తీసుకున్నారా ? అని ప్రశ్నించారు. తీవ్ర దుమారం రేపిన ఈ వ్యాఖ్యలనే రికార్డుల నుంచి తొలగించాలని రాహుల్ కోరారు.



అయితే, తాను చేసిన విజ్ఞప్తికి సభాపతి సానుకూలంగా స్పందించారని, తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని స్పీకర్‌తో భేటీ అనంతరం రాహుల్ గాంధీ విలేకరులతో అన్నారు. అదానీ అంశంపై చర్చ జరగకూడదనే లక్ష్యంతో బీజేపీ ఎంపీలు తమపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఓవైపు అదానీ, మోదీ చిత్రాలు.. మరోవైపు 'అదానీ–మోదీ భాయ్ భాయ్' అనే మాటలు ముద్రించి ఉన్న సంచులతో మంగళవారం పార్లమెంట్ వద్ద నిరసన తెలియజేసిన ఇండియా కూటమి ఎంపీలు బుధవారం మరింత వినూత్నంగా తమ నిరసన తెలియజేశారు. పార్లమెంట్ భవనం ప్రవేశ ద్వారం వద్ద బీజేపీ ఎంపీలకు జాతీయ జెండా(త్రివర్ణ పతాకం ముద్రించిన కార్డులు), చిన్న గులాబీ పువ్వు ఇచ్చి స్వాగతిస్తూ సభ సజావుగా జరిగేందుకు సహకరించాలని కోరారు. ఇదే క్రమంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు రాహుల్ గాంధీ జాతీయ జెండా, గులాబీ పువ్వు అందజేశారు. కానీ, రాజ్‌నాథ్ వాటిని స్వీకరించకుండానే ముందుకు వెళ్లిపోయారు. కాగా, ఎంతో మంది సామాన్యులకు జీవనాడి లాంటి ప్రభుత్వ రంగ బ్యాంకు(పీఎస్‌బీ)లను మోదీ ప్రభుత్వం.. కొన్ని ధనిక, శక్తిమంతమైన సంస్థలకు ప్రైవేటు పెట్టుబడి సంస్థలుగా మార్చేసిందని రాహుల్ గాంధీ దుయ్యబట్టారు. బుధవారం అఖిల భారత బ్యాంకింగ్ అధికారుల సమాఖ్యకు చెందిన ప్రతినిధులతో రాహుల్ సమావేశమయ్యారు. అనంతరం 'ఎక్స్'లో ఈ మేరకు పోస్టు చేశారు. తన మోసపూరిత స్నేహితుల కోసం ప్రభుత్వ రంగ బ్యాంకులను అపరిమిత నిధుల వనరుగా చూడటాన్ని మోదీ ప్రభుత్వం ఇకనైనా నిలివేయాలని అన్నారు.

# 2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్‌స్టేషన్.. ప్రకటించిన కేంద్రమంత్రి జితేంద్ర సింగ్..!




అంతరిక్షరంగంలో భారత్ చరిత్ర సృష్టిస్తున్నది. ఎప్పటికప్పుడు సరికొత్త విజయాలను సాధిస్తూ వస్తున్నది. తాజాగా కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ కీలక ప్రకటన చేశారు. 2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్ స్టేషన్ ఉంటుందని వెల్లడించారు. సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించుకోబోతున్నామన్నారు. అలాగే, 2040 నాటికి చంద్రుడిపై భారతీయుడు కాలుమోపుతారన్నారు. ఫిబ్రవరి 27న తిరువనంతపురంలో గగన్‌యాన్ మిషన్‌ను సంబంధించిన వ్యోమగాముల పేర్లను ప్రకటించిన అనంతరం.. ప్రధాని నరేంద్ర మోదీ 2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్ స్టేషన్ ఉంటుందని చెప్పారు. ఇప్పుడు ఈ కల త్వరలోనే నెరవేరబోతున్నది. ప్రస్తుతం దేశాలకు స్పేస్‌స్టేషన్స్ ఉన్నాయి. భారత్ సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని నిర్మిస్తే.. చారిత్రాత్మక విజయంతో పాటు సొంత స్పేస్‌స్టేషన్ ఉన్న మూడోదేశంగా నిలువనున్నది. భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ భారత్ స్పేస్ స్టేషన్ కోసం ప్రణాళికలు రూపొందించింది. 52 టన్నుల బీఏఎస్ తొలుత ముగ్గురు వ్యోమగాములు వెళ్లొచ్చు. భవిష్యత్‌లో దాని సామర్థ్యాన్ని ఆరుకి పెంచే యోచనలో ఉన్నది. బెంగళూరులోని యూఆర్‌రావు శాటిలైట్ సెంటర్‌లో జరిగిన కన్నడ సాంకేతిక సదస్సులో ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడయ్యాయి. బీఏఎస్ అనేది లైఫ్ సైన్సెస్, మెడిసిన్ రంగాల్లో శాస్త్రీయ పరిశోధనలకు మద్దతు ఇచ్చేందుకు, అంతరిక్ష పరిశోధనలను మెరుగుపరిచేందుకు భారత్ అభివృద్ధి చేస్తున్న మాడ్యులర్ స్పేస్ స్టేషన్. తొలి మాడ్యుల్ 2028లో ఎల్‌వీఎం3 వాహకనౌక ద్వారా ప్రారంభించనున్నట్లు భావిస్తున్నారు. నాలుగు సంవత్సరాల తర్వాత స్పేస్‌స్టేషన్ రూపుదిద్దుకుంటుంది. స్పేస్‌స్టేషన్ మాడ్యుల్స్‌ని పలు దశల్లో నింగిలోకి పంపి.. ఆ తర్వాత అంతరిక్షంలోనే వాటిని అనుసంధానిస్తారు. 2035 నాటికి స్పేస్‌స్టేషన్ పూర్తవుతుంది. ప్రస్తుతం విశ్వంలో ఒకే స్పేస్‌స్టేషన్ ఉన్నది. దీన్ని నానా అనేక దేశాల సహకారంతో నిర్మించింది. ప్రస్తుతం చైనా సైతం సొంతంగా ఇంటర్‌నేషనల్ స్పేస్‌స్టేషన్‌ను నిర్మిస్తున్నది. భారత్ సైతం బీఎస్ఏని నిర్మిస్తే మూడోదేశంగా నిలువనున్నది. ఈ స్టేషన్‌కు భారత అంతరిక్ష కేంద్రంగా నామకరణం చేశారు. ఇది భవిష్యత్తులో అంతరిక్ష యాత్రల కోసం మైక్రోగ్రావిటీ, మానవ ఆరోగ్యం, లైఫ్ సస్టెయినింగ్ టెక్నాలజీస్‌పై అధ్యయనానికి అనుమతి ఇస్తుంది. అమెరికా, చైనా దేశాలు ఇప్పటికే తమ వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపుతున్నాయి. తాజాగా ఆ జాబితాలో భారత్ పేరు సైతం చేరనున్నది. ఈ ప్రాజెక్ట్ లక్ష్యం యువ శాస్త్రవేత్తలను ప్రేరేపించడంతో పాటు అంతరిక్షరంగంలో కొత్త వ్యాపార అవకాశాలను సృష్టించడం. చంద్రయాన్-1తో చంద్రుడిపై తొలిసారిగా నీటిజాడలను గుర్తించింది. ఆ తర్వాత చంద్రయాన్-3తో దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన తొలిదేశంగా ఇస్రో నిలిచింది. భారత్ స్పేస్ స్టేషన్ సైతం గర్వకారణంగా నిలువనున్నది. అదే సమయంలో అంతరిక్ష పరిశోధనల్లో భారత దేశ స్థానాన్ని సుస్థిరం చేయనున్నది.

## బెంగాల్‌లో 40 రాఫెల్స్, రెండు సరిపోతాయి.. బంగ్లాదేశ్‌ను హెచ్చరించిన సువేందు అధికారి



పొరుగు దేశమైన బంగ్లాదేశ్‌లో మైనారిటీలైన హిందువులు, హిందూ ఆలయాలపై జరుగుతున్న దాడులపై భారత్‌లో నిరసనలు తీవ్రమవుతున్నాయి. ఇందులో భాగంగా పశ్చిమ బెంగాల్‌కు చెందిన బీజేపీ నేత సువేందు అధికారి బంగ్లాదేశ్‌ను హెచ్చరించారు. బెంగాల్‌లో 40 రాఫెల్స్ ఉన్నాయన్న ఆయన ఆ దేశంపై దాడికి రెండు సరిపోతాయని అన్నారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని బసిర్‌హట్‌లో బంగ్లాదేశ్ సరిహద్దు సమీపంలోని ఘోజదంగా వద్ద పలు హిందూ సంఘాలతోపాటు బీజేపీ మంగళవారం నిరసన చేపట్టింది. కాగా, బెంగాల్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత అయిన సువేందు అధికారి ఈ నిరసనకు నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన బంగ్లాదేశ్‌పై మండిపడ్డారు. భారత్‌పైనే బంగ్లాదేశ్ ఆధారపడిందని అన్నారు. 97 ఉత్పత్తులను పంపకపోతే మీకు కూడు, గుడ్డ ఉండవని విమర్శించారు. అలాగే జార?ండ్ నుంచి ఉత్పత్తి చేసే విద్యుత్తు సరఫరా చేయకపోతే బంగ్లాదేశ్‌లోని 80 శాతం గ్రామాలు చీకట్లో మగ్గుతాయని అన్నారు. మరోవైపు బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు ఆపకపోతే రాఫెల్ యుద్ధ విమానాలను పంపుతామని సువేందు అధికారి హెచ్చరించారు. 'హసిమారాలో 40 రాఫెల్ విమానాలు ఉన్నాయి. కేవలం రెండు విమానాలు పంపితే ఆ పని పూర్తి అవుతుంది' అని అన్నారు. అలాగే బంగ్లాదేశ్‌లోని మహ్మద్ యూనస్ ప్రభుత్వాన్ని తాలిబాన్‌తో పోల్చారు. 'ఉగ్రవాద, రాడికల్, మానవ వ్యతిరేక' ప్రభుత్వంగా అభివర్ణించారు. బంగ్లాదేశ్‌కు వ్యతిరేకంగా డిసెంబరు 16న పెద్ద సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు.

## రిమోట్ కంట్రోల్ జన్యు చికిత్సతో క్యాన్సర్‌కు చెక్



### అభివృద్ధి చేసిన అమెరికా శాస్త్రవేత్తలు

ప్రాణాంతక క్యాన్సర్‌కు సరికొత్త జన్యు చికిత్స విధానాన్ని అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ సదరన్ కాలిఫోర్నియా(యూఎస్‌సీ)కి చెందిన శాస్త్రవేత్తలు రూపొందించారు. ఈ జన్యు చికిత్స ద్వారా శరీర రోగ నిరోధక వ్యవస్థకు నష్టం లేకుండా క్యాన్సర్‌కు చికిత్స అందించవచ్చని వీరు చెప్తున్నారు. ఎలుకలకు ప్రయోగాత్మకంగా ఈ కొత్త జన్యు చికిత్సను చేయగా, విజయవంతంగా క్యాన్సర్‌ను అంతం చేసింది. ఇందుకు సంబంధించిన వివరాలు 'నేచర్ కమ్యూనికేషన్స్'లో ప్రచురితమయ్యాయి. సీఆర్ఐఎస్‌పీఆర్ అనే విధానం ద్వారా క్యాన్సర్ బాధితులకు జన్యు చికిత్స అందిస్తారు. కాస్9 అనే ఎంజైమ్‌ను ఉపయోగించి ఈ విధానం ద్వారా జీన్ ఎడిటింగ్ చేసి క్యాన్సర్‌కు చికిత్స చేస్తారు. అయితే, ఇది శరీరంలో ఎప్పుడూ ఒకే చోట ఉండదు. దీని అవసరం తీరిన తర్వాత కూడా శరీరంలోని జన్యువులను ఎడిటింగ్ చేస్తూ ఉంటుంది. దీంతో రోగ నిరోధక శక్తికి నష్టం వాటిల్లుతుంది. ఈ సవాల్‌కు పరిష్కారంగా శాస్త్రవేత్తలు కొత్త సీఆర్ఐఎస్‌పీఆర్ విధానాన్ని తయారుచేశారు. సిరల ద్వారా దీనిని రోగి శరీరంలోకి పంపిస్తారు. వేడి ద్వారా యాక్టివేట్ అయ్యేలా దీనిని రూపొందించారు. అల్ట్రాసౌండ్ ద్వారా వేడిని కలిగించి ఈ సీఆర్ఐఎస్‌పీఆర్‌ను యాక్టివేట్ చేసి జీన్ ఎడిటింగ్ చేస్తారు. కొన్ని రోజుల తర్వాత ఇది దానికదే పని చేయడం ఆగిపోతుంది. తద్వారా రోగ నిరోధక శక్తిపై ప్రతికూల ప్రభావం ఉండదు. కావాల్సినప్పుడు అల్ట్రాసౌండ్ ద్వారా మళ్లీ సీఆర్ఐఎస్‌పీఆర్‌ను యాక్టివేట్ చేయొచ్చు. దీని ద్వారా శరీరంలో ఎక్కడ అవసరం అయితే అక్కడ చికిత్స అందించవచ్చని శాస్త్రవేత్తలు చెప్తున్నారు.

# కాబోయే కోడలికి కీలక పదవి అప్పగించిన ట్రంప్



అమెరికా కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన కుటుంబ సభ్యులకు కీలక పదవులను అప్పగిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా కాబోయే కోడలికి కీలక పదవి కట్టబెట్టారు. తన కుమారుడు డొనాల్డ్ జూనియర్ కు కాబోయే భార్య కింబర్లీ గిల్‌ఫోయిల్‌ను గ్రీక్ రాయబారిగా నియమించారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా ట్రంపే స్వయంగా ప్రకటించారు. గ్రీక్‌తో బలమైన ద్వైపాక్షిక సంబంధాలను పెంపొందిం చుకునేందుకు, రక్షణ సహకారం, వాణిజ్యం, ఆర్థిక ఆవిష్కరణలు తదితర విషయాల్లో కింబర్లీ బలమైన దౌత్య సంబంధాలు నెలకొల్పగలదని ఈ సందర్భంగా ట్రంప్ ఆకాంక్షించారు. కాగా, కింబర్లీ గతంలో ఫాక్స్‌న్యూస్ హోస్ట్‌గా పనిచేశారు. అనంతరం పొలిటికల్ ఫండ్ రైజర్‌గానూ బాధ్యతలు నిర్వహించారు. మీడియా, రాజకీయాలతో ఆమెకు ఉన్న విస్తృత అనుభవం, నాయకత్వంతోపాటు తెలివితేటలు ఆమెకు ఈ పదవి కట్టబెట్టడానికి కారణమని ట్రంప్ పేర్కొన్నారు. కాగా, డిసెంబర్ 31, 2020లో ట్రంప్ కుమారుడు జూనియర్ ట్రంప్‌తో కింబర్లీ నిశ్చితార్థం జరిగిన విషయం తెలిసిందే. ఇక ఇటీవలే ట్రంప్ తన వియ్యంకులకు కీలక పదవులు అప్పగించిన విషయం తెలిసిందే. పశ్చిమాసియా వ్యవహారాల సలహాదారుగా మస్సద్ బౌలోస్‌ను ఎంపిక చేసుకున్నారు. బౌలోస్ లెబనీస్-అమెరికన్ వ్యాపారవేత్త. ఆయన కుటుంబ సభ్యులకు నైజీరియా, లెబనాన్‌లలో వ్యాపారాలు ఉన్నాయి. ట్రంప్ చిన్న కుమార్తె టిఫ్ఫనీని బౌలోస్ కుమారుడు మైఖేల్ వివాహం చేసుకున్నారు. ఇక మరో వియ్యంకుడు చార్లెస్ కుష్నర్‌ను ఫ్రాన్స్ రాయబారిగా ఎంపిక చేసుకున్నారు. ట్రంప్ అల్లుడు జారెడ్ కుష్నర్‌కు తండ్రి చార్లెస్ కుష్నర్.

## ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు మృతి.. మందుపాతర పేలి జవాన్‌లకు గాయాలు



ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో భద్రతాసిబ్బందికి, మావోయిస్టులకు మధ్య బుధవారం ఉదయం ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. గంగ్లూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ముంగా గ్రామంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్లో ఒక మావోయిస్టు మరణించాడు. ఈ సందర్భంగా మావోయిస్టులు మందుపాతర పేల్చడంతో ఇద్దరు భద్రతాసిబ్బందికి గాయాలయ్యాయి. ముంగా గ్రామంలో మావోయిస్టు డివిజన్ కమిటీ మెంబర్ దినేష్ మొదియమ్, కమాండర్ వెల్లాతోపాటు 30 నుంచి 40 మంది భేటీ అయ్యారన్న సమాచారం మేరకు భద్రతా సిబ్బంది కూంబింగ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ సందర్భంగా మావోయిస్టులు తారసపడటంతో ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. కాల్పులు శబ్దం ఆగిన అనంతరం భద్రతా సిబ్బంది పరిశీలించగా ఒక మావోయిస్టు మృతదేహం లభించింది. ఘటనా స్థలం నుంచి మావోయిస్టులకు సంబంధించిన 9 ఎంఎం పిస్టల్, ఒక మందుపాతర, ఆరు రిమోట్ స్విచ్‌లు, మావోయిస్టులకు సంబంధించిన ఇతర వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గాయపడ్డ డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డులను చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేర్పించారు. ఘటనా ప్రాంతంలో ఇంకా కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతున్నది.

## కస్టడీలోనే దక్షిణ కొరియా మాజీ రక్షణ మంత్రి ఆత్మహత్యాయత్నం



సియోల్: దక్షిణ కొరియా రక్షణ శాఖ మాజీ మంత్రి కిమ్ యాంగ్ హున్.. పోలీసుల కస్టడీలోనే ఆత్మహత్యకు ప్రయత్నించారు. కానీ చివరి నిమిషాల్లో ఆయన ప్రయత్నాలను అడ్డుకున్నారు. గత రాత్రి బలవన్మరణానికి పాల్పడేందుకు కిమ్ ట్రై చేశారు. కానీ అతన్ని గుర్తించడంతో ఆ ప్రయత్నం నుంచి అతను తప్పుకున్నట్లు చెబుతున్నారు. ప్రస్తుతం ఆయన్ను గార్డింగ్ రూమ్‌లో పెట్టారు. ఆయనకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేవు. ఇటీవల దక్షిణ కొరియా ప్రధాని సైనిక పాలన ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఆ ప్రతిపాదన చేసింది మంత్రి కిమ్. దక్షిణకొరియాలో డిసెంబర్ 3వ తేదీ సైనిక పాలన విధిస్తూ ప్రకటన చేశారు. ఆ కేసులో కిమ్ యాంగ్‌ను అరెస్టు చేశారు. డిటెన్షన్ సెంటర్‌లో ఆయన ఆత్మహత్యకు ప్రయత్నించారు. అండర్‌వియర్ ద్వారా కిమ్ సూసైడ్ చేసుకునేందుకు ప్రయత్నించినట్లు తెలుస్తోంది. ఆదివారం రోజు రక్షణ శాఖ మాజీ మంత్రి అదుపులోకి తీసుకున్నారు. బుధవారం రోజున అతన్ని అధికారికంగా అరెస్టు చేశారు. అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌పై తిరుగుబాటుకు పాల్పడినట్లు కిమ్‌పై ఆరోపణలు ఉన్నాయి.

## 2031 నాటికి అణుశక్తి సామర్థ్యం 3 రెట్లు పెంపు: కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్



గడిచిన పదేళ్లలో భారత అణుశక్తి సామర్థ్యం రెండింతలు అయినట్లు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. ఇవాళ లోక్‌సభలో ఆయన మాట్లాడారు. పదేళ్లలో 4780 మెగావాట్ల నుంచి 8081 మెగావాట్లకు అటామిక్ పవర్ కెపాసిటీ పెరిగినట్లు చెప్పారు. అణుశక్తి శాఖ, అంతరిక్ష శాఖలకు చెందిన మంత్రి జితేంద్ర మాట్లాడుతూ.. 2014 నుంచి అటామిక్ పవర్ రంగంలో భారత్ కీలక మార్పులు చూసిందన్నారు. గడిచిన 60 ఏళ్లలో సాధించలేనిది, గత రెండు దశాబ్దాల్లో సాధించినట్లు మంత్రి తెలిపారు. ఇక 2031-32 నాటికి అణుశక్తి ఉత్పాదక సామర్థ్యం 22,480 మెగావాట్లకు పెరగనున్నట్లు జితేంద్ర అంచనా వేశారు. ఇది సాంకేతిక నిపుణత్వమే కాకుండా, దీనికి రాజకీయ కాంక్ష కూడా తోడైనట్లు ఆయన వెల్లడించారు. ప్రస్తుతం 50 శాతం విద్యుత్తును స్థానిక రాష్ట్రాలకు, 35 శాతం పక్క రాష్ట్రాలకు, 15శాతం జాతీయ గ్రిడ్‌కు కేటాయిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఫెడరల్ స్ఫూర్తితో ఈ ఫార్ములా అమలు చేస్తున్నట్లు చెప్పారు. కూడంకుళం, కల్పక్కం పవర్ జనరేటర్ యూనిట్లు 2014 తర్వాత భారీ స్థాయిలో అణుశక్తిని ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. అటామిక్ ఎనర్జీని చాలా శాంతియుగా, ఆవిష్కృత పద్ధతుల్లో వినియోగిస్తున్నట్లు చెప్పారు. దేశంలో 21 శాతం థోరియం నిల్వలు ఉన్నట్లు చెప్పారు. యురేనియంపై ఆధారపడడం తగ్గించేందుకు భవానీ ప్రాజెక్టు ద్వారా థోరియం నిల్వలను అన్వేషిస్తున్నట్లు తెలిపారు.

# స్పీకర్ కారును ఛేజ్ చేసిన అనుమానాస్పద వాహనం.. పోలీసులు అలెర్ట్



అనుమానాస్పద వాహనం స్పీకర్ కారును ఛేజ్ చేసింది. జాతీయ రహదారిపై కొంత దూరం వరకు వెంబడించింది. ఆ కారులో ఉన్న వారు స్పీకర్ వాహనాన్ని ఫొటోలు తీశారు. గమనించిన ఎస్కార్ట్ సిబ్బంది పోలీసులను అలెర్ట్ చేశారు. దీంతో భద్రత కోసం పలు పోలీస్ వాహనాలు తరలివచ్చాయి. రాజస్థాన్ అసెంబ్లీ స్పీకర్ వాసుదేవ్ దేవ్‌నానీ మంగళవారం జైపూర్ నుంచి అజ్మీర్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా అనుమానాస్పద వావాహనం ఆయన కారును వెంబడించింది. ఆ వాహనంలో నలుగురు యువకులున్నారు. హైవేపై కొంతసేపు స్పీకర్ కారును అనుసరించారు. తమ మొబైల్ ఫోన్లలో స్పీకర్ కారు ఫొటోలు, వీడియోలు తీశారు. కాగా, స్పీకర్ వాసుదేవ్ దేవ్‌నానీ కారును అనుమానాస్పద వాహనం వెంబడించడాన్ని ఎస్కార్ట్ సిబ్బంది గమనించారు. వెంటనే పోలీసులను అలెర్ట్ చేశారు. దీంతో పోలీస్ వాహనాలు అక్కడకు చేరుకున్నాయి. స్పీకర్ కారుకు భద్రతగా నిలిచాయి. స్పీకర్ సురక్షితంగా అజ్మీర్ చేరుకున్నట్లు పోలీసులు తెలిపారు. అనుమానాస్పద వాహనం వెంబడించడంపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# మంత్రిపై చేసిన ఆరోపణలకు బహిరంగ చర్చకు సిద్ధమా...

## మండల కాంగ్రెస్ కార్యదర్శి మాడుగుల సంపత్ కుమార్...

**భీమదేవరపల్లి డిసెంబర్ 11( ప్రజా తీర్పు విలేఖరి)**

గత పది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కరీంనగర్ బిజెపి ఎంపీ బండి సంజయ్, హుస్నాబాద్ నియోజకవర్గం లో ఏమి అభివృద్ధి చేశాడని మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మాడుగుల సంపత్ విమర్శించారు. భీమదేవరపల్లి మండలం కొత్తకొండ లో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో అభివృద్ధి చేసింది ఏది హుస్నాబాద్ కు తెచ్చిన నిధులు ఎన్ని ఒక్క సంవత్సరంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిలో మీరు చేసింది అనువంత లేదు దాన్ని దృష్టిలో ఉంచుకొని బిజెపి నాయకులు మాట్లాడాలి అన్నారు. మీకు ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నారా అని సవాలు విసురుతున్నామని పేర్కొన్నారు.కొత్తకొండ వీరన్న దేవాలయంపై సవతి ప్రేమ చూపిస్తూ ఉన్న బిజెపి దేవాలయ అభివృద్ధికి ఎన్ని నిధులు తెచ్చారో కేంద్రం ప్రభుత్వము నుండి అమలులో ఉన్న ప్రసాదం పథకం



ద్వారా కరీంనగర్ పార్లమెంటు నియోజక వర్గానికి ఎన్ని నిధులు కేటాయిచారో చెప్పాలిని చెప్పాలని అన్నారు.గత సంవత్సరం నుండి హుస్నాబాద్ నియోజకవర్గంలో ఉన్న దేవాలయాలకు హుస్నాబాద్ ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ ఎన్ని నిధులు కేటాయించారు.అనేది మేము తెలుపుతాం అభివృద్ధి చేయలేని మీరే ఆరోపణలు చేస్తే అభివృద్ధి చేసే మేము ఊరుకునేది లేదు హెచ్చరించారు. ఇకనైనా అసత్య ప్రచారాలు మానుకొని అభివృద్ధి కోసం ముందుకు రండి కేంద్ర ప్రభుత్వం నుండి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు కేటాయించి మాట్లాడండి అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీపతి సంపత్,అంబాల మంజుల ,కొండ్ర సత్యం తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ క్రీడలకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది

**కొప్పరపు రాజిరెడ్డి ప్రజా తీర్పు ప్రతినిధి బెజ్జంకి**

గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ అన్నారు . బుధవారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో ఎంపీడీవో క డివేరి ప్రవీణ్, ఎస్సై జె కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఒగ్గ దామేదర్ తో కలిసి సీఎం కప్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల స్థాయి క్రీడల నుండి జిల్లా స్థాయి క్రీడల వరకు విద్యార్థులు నైపుణ్యతను కనబరిచి విజయం సాధించాలని పేర్కొన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందిస్తుందని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ మహాతీ లక్ష్మి, సూపర్డెంట్ ఆంజనేయులు,వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య, రావుల నర్సయ్య, ఐలేని శ్రీనివాస్ రెడ్డి, లింగాల శ్రీనివాస్, రొడ్డ మల్లేశం, సందీప్, బండి పెల్లి శ్రీనివాస్, తూముల సంతోష్, ప్రధానోపాధ్యాయులు.ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ నాయకుడు మృతి

### పలువురు రాష్ట్ర సిపిఐ నాయకులు సంతాపం

**భీమదేవరపల్లి డిసెంబర్ 11 (ప్రజా తీర్పు విలేఖరి):**

వంగరలో జిల్లా సిపిఐ నాయకుడు మంచాల తిరుపతి అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం రోజున సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ మంచాల తిరుపతి స్వగ్రామ వంగరలో మృతి చెందాడు. మాజీ ఎమ్మెల్యే సిపిఐ సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబం సభ్యులను ఈ పరామర్శకుసిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్యోతి జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి రాష్ట్ర సమితి సభ్యులు ఆదర్శ శ్రీనివాస్ తోట బిక్షపతి పుత్కూరి రాములు కర్రే లక్ష్మన్న బత్తిని సదానందం ఆదరి రమేష్ రావు తిరుపతి బోడ బాలరాజు మర్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు



## యువత క్రీడల్లో రాణించాలి

### బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి

**వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ డిసెంబర్ 11**

యువత క్రీడల్లో రాణించాలని, క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. కరీంనగర్ పట్టణం 11 డివిజన్ బిజెపి నాయకుడు కోట శ్రావణ్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక జిపి యంగ్ స్టార్స్ క్రికెట్ క్రీడాకారులకు జెర్సీలు ,బ్యాట్లను బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమం నిర్వాహకులు, బిజెపి నాయకులు కోట శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ 11వ డివిజన్ లో ఉన్న యువత క్రీడల్లో రాణించడానికి తన వంతు ప్రోత్సాహం ఇవ్వాలనే ఉద్దేశంతో క్రికెట్ క్రీడాకారులకు జెర్సీలు, బ్యాట్లు అందించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో క్రీడాకారులకు మరిన్ని సేవలు అందిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సంపత్ రావు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, బొంత కళ్యాణ్ చంద్ర,రాష్ట్ర మహిళా మోర్చా సభ్యురాలు గాయత్రి, మానకొండూరు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కత్తి ప్రభాకర్ గౌడ్ , 11 డివిజన్ ఇంఛార్జ్ భాస్కర్, బూత్ అధ్యక్షులు కనకరాజు, భూమయ్య, విజయ్,మానకొండూరు జిల్లా నాయకులు బైరి శ్రీను, విజయ్, సత్యం, బిక్షపతి,పాల్గొన్నారు..



## మోహన్ బాబుపై హత్యా యత్నం కేసు నమోదు చేయాలి

### నిర్మల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతిపత్రం అందజేత

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ డిసెంబర్ 11)**

సమాచారం సేకరణకు వెళ్లిన ఈటీవీ టీవీ9 టీవీ ఛానళ్ల ప్రతినిధులపై దాడికి పాల్పడిన సీనియర్ సినీ నటుడు మంచు మోహన్ బాబుపై హత్యా యత్నం కేసు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలని నిర్మల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. బుధవారం నిర్మల్ ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అనంతరం ఆర్డీవో కు వినతిపత్రం అందజేశారు.వారు మాట్లాడుతూ మోహన్ బాబు విలనిజం జర్నలిస్టులపై నడవదన్నారు. ఒక సినిమా నటుడుగా, నిర్మాతగా, డైరెక్టర్ గా, పార్ట్ టైం రాజకీయ వేత్తగా, విద్యా సంస్థల నిర్వాహకుడిగా, రియల్ ఎస్టేట్ ఓనర్ గా,ఎన్ని పాత్రలు వేసినా తన క్రిమినల్ బుద్ధిని మోహన్ బాబు ఏనాడు వదిలి పెట్ట లేదని ధ్వజమెత్తారు. నిజాలను భరించే శక్తిలేక ఈటీవీ ,టీవీ 5,టీ.వీ.9 ప్రతినిధులపై నటుడు మోహన్ బాబు వీరావేశంగా దాడి చేయడం అర్థం అవుతుందన్నారు. మోహన్ బాబుపై హత్యా యత్నం కేసు నమోదు చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన తప్పదని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో నిర్మల్ ప్రెస్ క్లబ్ తాత్కాలిక కమిటీ సభ్యులు బూస సత్యనారాయణ, అల్లం అశోక్, టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పి పోశెట్టి, గుమ్మల అశోక్, సోషల్ మీడియా కన్వీనర్ యేగేష్ కుమార్ ,జిల్లా సంయుక్త కార్యదర్శులు మనోజ్, హనుమాన్లు, ఆయా ఎలక్ట్రానిక్ మీడియా, పత్రికల రిపోర్టర్స్ శ్రీనివాస్, నరేందర్, ఉస్మాన్, పి, శ్రీనివాస్, ఆనంద్,రంజిత్, శివ, నాని భోజన్న, రవీందర్, సాయన్న, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారిగా ప్రముఖ నంది అవార్డు గ్రహీత డా. మాంకాల నవీన్ కుమార్

**సిద్దిపేట జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి,,,**

అతని సేవలను గుర్తించి నియమించిన జిల్లా అధ్యక్షులు శ్రీ తణుకు ఆంజనేయులు పలువురు రాష్ట్ర మరియు జిల్లా నాయకుల ఆధ్వర్యంలో స్థానిక వి వి ఎస్ ఎస్ కన్వెన్షన్ లో నియామక పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షులుఈ సందర్భంగా అదే విధంగా నా నియామకానికి సహకరి%శీ%చిన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి శ్రీ గంప శ్రీనివాస్ కి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ అయిత రత్నాకర్ కి జిల్లా తాజామాజీ అధ్యక్షులు శ్రీ కాసం నవీన్ కుమార్కిఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీ యాసాల వెంకట్ లింగం కిశ్రీ మంచాల శ్రీనివాస్ కిజిల్లా తాజామాజీ ప్రధాన కార్యదర్శిశ్రీ తడక లింగమూర్తి కి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం కార్యదర్శి మాంకాల నాగరాణి మరియుజిల్లాలో వివిధ హోదాల్లో ఉన్న సంఘం నాయకులకు పెద్దలకు నా కృతజ్ఞతలు తెలియజేసి నాకు అప్పగించిన భాద్యతలతో జిల్లాలో పూర్తి స్థాయిలో సంఘం పట్ల సేవలను సద్వినియోగం చేసి జిల్లాలో ఎన్నికైన మన జిల్లా నూతన కార్యవర్గ సభ్యులతో కలిసి, మా కుటుంబ సభ్యుల మరియు తోటి ఆర్యవైశ్య సోదర సోదరీమణుల మన్ననలతో ఆశీస్సులు పొందుతూ అందరి సహకారంతో ఆర్యవైశ్యుల ఐఖ్యతకు, సంఘం బలోపేతానికి కృషి చేస్తానని గౌరవ పూర్వకముగా తెలియజేసారు,





## జాతీయ స్పీడ్ రోలర్ స్కేటింగ్‌లో రజత పతకం.

### సాధించిన హైదరాబాద్ విద్యార్థి

**శేరిలింగంపల్లి, ప్రజాతీర్పు:**

మైసూర్‌లో డిసెంబర్ 05 నుంచి 11 వరకు జరిగిన 62వ జాతీయ స్పీడ్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్-2024లో తెలంగాణ హైదరాబాద్ కు చెందిన గుడ్ల అర్ణవ్ 2 రజత పతకాలతో మొదటి స్థానంలో నిలిచాడు. సికింద్రాబాద్ మచ్చబొల్లారానికి చెందిన గుడ్ల అర్ణవ్ ఆల్వాల్ లోని భాష్యం స్కూల్ లో 5 వ తరగతి చదువుతున్నాడు. కాగా అర్ణవ్ జిల్లా నుండి 3 బంగారు పథకాలు,రాష్ట్ర స్థాయిలో 3 బంగారు పథకాలు సాధించాడు.ఇప్పటి వరకు అర్ణవ్ ఓపెన్ నేషనల్ స్కేటింగ్ రేసింగ్ లో మొత్తం 5 గోల్డ్ మెడల్స్,2 రజత పతకాలు సాధించాడు.ం



## మహేశ్వరం CHC ని సందర్శించిన లక్ష్మారెడ్డి

**మహేశ్వరం నియోజకవర్గం (ప్రజా తీర్పు పత్రికా రిపోర్టర్ వై యాదగిరి)...**

ఆస్పత్రి సేవలపై రోగులతో మాట్లాడిన కిచ్చెన్న మహేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అన్ని చికిత్సలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.ఇవాళ CHCని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులతో కలిసి KLR సందర్శించారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... ఆసుపత్రికి అవసరమైన వైద్య సదుపాయాలు, డయాలసిస్ యంత్రాలు 5 నుంచి 10కి పెంచేందుకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రితో మాట్లాడి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు.తక్షణం అవసరమైన వైద్య పరికరాలు, మౌలిక వసతులు KLR ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేయాలని తన వ్యక్తిగత సిబ్బందిని లక్ష్మారెడ్డి ఆదేశించారు.ఈకార్యక్రమంలో ఆసుపత్రి వైద్య సిబ్బంది, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడమే సీఎం కప్ లక్ష్యం.

(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ డిసెంబర్ 11)




గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడమే సీఎం కప్ 2024 లక్ష్యమని, అందుకొరకే ఈ పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుందని ఎంపిడివో అబ్దుల్ సమద్ పేర్కొన్నారు,బధవారం మండల కేంద్రమైన తానూర్ లోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో మండల స్థాయిలో వివిధ క్రీడలు నిర్వహించి సీఎం కప్ పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతులు ప్రధానం చేశారు,ఈ సందర్భంగా ఎంపిడివో అబ్దుల్ సమద్ మాట్లాడుతూ.. జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి క్రీడాలలో జిల్లా ,రాష్ట్రస్థాయిలో విజేత లుగా నిలిచి తానూర్ మండలం పేరును నిలబెట్టాలని కోరారు,తెలంగాణ ప్రభుత్వం క్రీడాకాలను ప్రోత్సహిస్తూ క్రీడాకారులకు పెద్దపీట వేస్తుందన్నారు, నిర్వహించిన వివిధ పోటీల్లో మండల పరిసరాల పాఠశాల నుండి 250 మంది విద్యార్థులు (క్రీడాకారులు) పాల్గొన్నారు. సిఎం కప్ 2024 క్రీడల్లో పాల్గొని విజేతులుగా నిలిచిన క్రీడాకారుల వివరాలు ఇలా ఉన్నాయి. 1.ఖో ఖో బాలురలి విభాగంలో మొదటి బహుమతి భోసి పాఠశాల విద్యార్థులు, రెండవ బహుమతిగా ఎల్వి పాఠశాల విద్యార్థులు, 2.ఖో ఖో బాలికలలి విభాగంలో మొదటి బహుమతి - భోసి 2వ బహుమతి గా బోరిగాం 3వాలీ బాల్ బాలురలి విభాగంలో లో మొదటి బహుమతి- బామ్ని తాండా వ బహుమతి - ఎల్వీ, 4.కబడ్డీ బాలురలి విభాగం లో మొదటి బహు మతిగా హిప్నెల్లీ, 2వ-తానూర్, 5లికబడ్డీ బాలికల విభాగంలో మొదటి బహుమతి కోలూర్, 2వ-బహుమతి తానూర్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు క్రీడాకా రులు విజేతలుగా నిలిచినట్లు నిర్వాహకులు అధికారులు తెలిపారు తెలిపారు, అనంతరం క్రీడాకారులకు బహుమతులు అందజేశారు,ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లింగమూర్తి,విద్యాధికారి నరేందర్,ఎంపిఓ నసిరోద్దీన్,అయా పాఠశాలల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు పిడి శ్రీధర్ పంచాయత్ సెక్రటరీలు, ఆయా పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## కోహెడలో బొమ్మ వెంకన్న జయంతి వేడుకలు

( ప్రజాతీర్పు ప్రతినిధి డిసెంబర్ 11 )

ఇందుర్తి మాజీ శాసనసభ్యులు సీనియర్ కాంగ్రెస్ నేత స్వర్గీయ బొమ్మ వెంకటేశ్వర్ జయంతి వేడుకలు కోహెడలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మున్నూరుకాపు సంఘం నియోజకవర్గ కన్వీనర్ గాజుల వెంకటేశ్వర్లు నేతృత్వంలో పార్టీలకు అతీతంగా కలిసి బొమ్మ వెంకన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి వెంకన్న అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ శెట్టి సుధాకర్, ఏఎం సి వైస్ చైర్మన్ భీమ్ రెడ్డి తిరుపతి రెడ్డి, గ్రామ అధ్యక్షులు ముంజ తిరుపతి గౌడ్, స్థానిక మాజీ వార్డు మెంబర్స్ వేల్పుల వెంకటస్వామి, అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు మంద మల్లేశం, భారత రాష్ట్ర సమితి పార్టీ బీ ఆర్ ఎస్ ఆశవాహ ఎమ్మెల్సీ అభ్యర్థి పిడిశెట్టి రాజు, తూటి బాల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆవుల మహేందర్, ఆటో సధి, వట్టిపల్లి పద్మారెడ్డి, బైరి సుధాకర్, అట్లా శ్రీనివాస్, గౌరవేణి సంపత్, రాజు,తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో ఘనంగా గీతా జయంతి వేడుకలు

వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ డిసెంబర్ 11



కరీంనగర్ శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో గీతా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో చిన్నారులు శ్రీకృష్ణులు రాధ సత్యభామ వేషధారణలో పాల్గొన్నారు. గీతా జయంతి సందర్భంగా పాఠశాలలోని చిన్నారులందరూ అష్టాదశ శ్లోకి గీత శ్లోకాలు పటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా చిదుర సురేష్, అతిథులుగా సిఏ మహేష్, విద్యాపీఠం పాలక మండల సభ్యులు ఎలగందుల సత్యనారాయణ వక్తగా హాజరయ్యారు.ఎలగందుల సత్యనారాయణ సందేశం ఇస్తూ కృష్ణుడు తోడు ఉండగా అర్జునుడికి ఆయుధాలు అవసరం లేదని అన్నారని అలాగే వెన్న దొంగిలించడానికి కృష్ణుడు చేసిన చిలిపి పనులను భగవద్గీతను చదవడం వల్ల ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు. ఇంటింటికి భగవద్గీతలో భాగంగా డాక్టర్ నాళ్ల సత్య విద్యసాగర్ భగవద్గీత పుస్తకాలను విద్యార్థులకు అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు బల్మూరి కరుణాకర్ రావు, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి , సమితి అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, సహ కార్యదర్శి కొండా గంగాధర్, తదితరులు పాల్గొన్నారని ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.


## 24గంటల్లో మోహన్ బాబును అరెస్ట్ చేయకపోతే తన ఇంటిని ముట్టడిస్తాం :

### భద్రాచలం జర్నలిస్టుల జేఏసి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, డిసెంబర్ 11

తెలంగాణ రాష్ట్ర రాజదాని హైదరాబాద్ నగరంలో టీవీ9 ప్రతినిధి రంజిత్ పై దాడి చేసిన మోహన్ బాబును వెంటనే అరెస్ట్ చేసి చట్ట పరమైన చర్యలు తీసుకుని శిక్షించాలని భద్రాచలం జర్నలిస్టుల జేఏసీ అధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మోహన్ బాబుపై హత్యాయత్నం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, 24 గంటల్లో అరెస్ట్ చేయకపోతే భద్రాచలం జర్నలిస్టుల జేఏసి అధ్వర్యంలో మోహన్ బాబు ఇంటిని ముట్టడిస్తామని భద్రాచలం జర్నలిస్ట్ జేఏసి హెచ్చరించింది. పట్టణంలోని ప్రధాన రహదారిపై ర్యాలీ అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నినాదాలు చేసి నిరసన తెలిపి ఆర్డీవో దామోదర్ కు మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం జర్నలిస్టుల జేఏసి నాయకులు పాల్గొన్నారు.





## ఆస్ట్రేలియా ల్యాబొరేటరీ నుంచి ప్రాణాంతక వైరస్‌ల వయల్స్ మిస్సింగ్

న్యూఢిల్లీ: ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌లాండ్‌లో ఉన్న పబ్లిక్ హెల్త్ వైరాలజీ ల్యాబొరేటరీ నుంచి ప్రాణాంతక సజీవ వైరస్‌లు ఉన్న వందలాది వయల్స్ మాయం కావడం కలకలం రేపుతున్నది. నిరుడు ఆగస్టులోనే ఇవి మాయం కాగా తాజాగా విషయం వెలుగులోకి వచ్చింది. అయితే, ఇవి అదృశ్యమయ్యాయా? లేదంటే ధ్వంసమయ్యాయా? అన్న విషయాన్ని అధికారులు కూడా స్పష్టంగా చెప్పలేకపోతున్నారు. దీనిపై ఆస్ట్రేలియా ప్రజారోగ్యశాఖతోపాటు క్వీన్స్‌ల్యాండ్ ఆరోగ్యశాఖ విచారణకు ఆదేశించాయి. ల్యాబ్ నుంచి మాయమైన వాటిలో హెండ్రా వైరస్, లిసావైరస్, హంటా వైరస్ సహా వివిధ రకాల అంటువ్యాధులకు చెందిన 323 వయల్స్ ఉన్నాయి. హెండ్రా వైరస్ జూనోటిక్ అంటే.. జంతువుల నుంచి మనుషులకు సోకే వైరస్. దీనిని ఆస్ట్రేలియాలో మాత్రమే గుర్తించారు. హంటా వైరస్ అనేది వివిధ రకాల వైరస్‌లతో కూడినది.

## 30 నిమిషాల వ్యాయామంతో జ్ఞాపకశక్తి మెరుగు


లండన్ : వయసు పెరిగే కొద్దీ జ్ఞాపకశక్తి, ఆలోచనా శక్తి తగ్గుతుంటుంది. దీనికి పరిష్కారం కనుగొనేందుకు యూనివర్సిటీ కాలేజ్ లండన్ పరిశోధకులు వినూత్న ప్రయోగం చేశారు. రోజూ 30 నిమిషాలు వ్యాయామం చేయటం ద్వారా జ్ఞాపకశక్తి, ఆలోచనాశక్తి మెరుగవుతున్నదని సైంటిస్టులు తేల్చారు. 'బ్లూమ్‌బర్గ్' కథనం ప్రకారం, రోజూ 30 నిమిషాలపాటు వ్యాయామంతోపాటు రాత్రి కనీసం 6గంటలు కంటినిండా నిద్ర ఉంటే.. మరుసటి రోజుకి ఆ వ్యక్తి ఆలోచనా శక్తి మెరుగువుతున్న సంగతి పరిశోధకులు గుర్తించారు. 50 -83 ఏండ్ల వయసున్న 76 మందిని ఎంచుకొని 8 రోజులపాటు వారితో 30 నిమిషాలపాటు వ్యాయామం చేయించారు. వారి జ్ఞాపకశక్తిని పరీక్షించేందుకు ఆన్‌లైన్ టెస్ట్ నిర్వహించారు. రోజూ అరగంట వ్యాయామం చేయటం ద్వారా, మరుసటి రోజు నిర్వహించిన ఆన్‌లైన్ టెస్ట్‌లో వాళ్ల స్కోర్ 2 నుంచి 5% పెరిగినట్టు గుర్తించారు.





## 'పర్యాటక' కాలుష్యం.. టాప్ 3లో భారత్

న్యూఢిల్లీ: అంతర్జాతీయ, దేశీయ పర్యాటకం ద్వారా వెలువడుతున్న కాలుష్య ఉద్గారాల్లో.. చైనా, అమెరికా, భారత్ దేశాల వాటా అత్యధికంగా ఉందని తాజా అధ్యయనం ఒకటి వెల్లడించింది.పర్యాటక కాలుష్య ఉద్గారాల్లో ఇవి మొదటి మూడు స్థానాల్లో నిలిచాయని 'క్వీన్స్‌లాండ్ వర్సిటీ' పరిశోధకులు లెక్కగట్టారు. 2009 నుంచి 2019 వరకు పదేండ్లలో 175 దేశాల దేశీయ, అంతర్జాతీయ పర్యాటకం వల్ల గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాల్లో పెరుగుదలను అంచనావేశారు. చైనాలో ఏటా పెరుగుతున్న (17శాతం) దేశీయ పర్యాటకం కారణంగా కాలుష్య ఉద్గారాలు 0.4 గిగాటన్నులు పెరిగిందని, అమెరికా వల్ల 0.2 గిగాటన్నులు, భారత్ వల్ల 0.1 గిగాటన్నులు కాలుష్యం భూ వాతావరణంలోకి చేరిందని అధ్యయనం తెలిపింది. పదేండ్లలో పర్యాటకం వల్ల కాలుష్య ఉద్గారాల విడుదల 3.7 నుంచి 5.2 గిగాటన్నులకు చేరుకుంది.



## రిమోట్ కంట్రోల్ జన్యు చికిత్సతో క్యాన్సర్‌కు చెక్

### అభివృద్ధి చేసిన అమెరికా శాస్త్రవేత్తలు

న్యూయార్క్: ప్రాణాంతక క్యాన్సర్‌కు సరికొత్త జన్యు చికిత్స విధానాన్ని అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ సదరన్ కాలిఫోర్నియా(యూఎస్‌సీ)కి చెందిన శాస్త్రవేత్తలు రూపొందించారు. ఈ జన్యు చికిత్స ద్వారా శరీర రోగ నిరోధక వ్యవస్థకు నష్టం లేకుండా క్యాన్సర్‌కు చికిత్స అందించవచ్చని వీరు చెప్తున్నారు. ఎలుకలకు ప్రయోగాత్మకంగా ఈ కొత్త జన్యు చికిత్సను చేయగా, విజయవంతంగా క్యాన్సర్‌ను అంతం చేసింది. ఇందుకు సంబంధించిన వివరాలు 'నేచర్ కమ్యూనికేషన్స్'లో ప్రచురితమయ్యాయి. సీఆర్ఐఎస్‌పీఆర్ అనే విధానం ద్వారా క్యాన్సర్ బాధితులకు జన్యు చికిత్స అందిస్తారు. కాస్9 అనే ఎంజైమ్‌ను ఉపయోగించి ఈ విధానం ద్వారా జీన్ ఎడిటింగ్ చేసి క్యాన్సర్‌కు చికిత్స చేస్తారు. అయితే, ఇది శరీరంలో ఎప్పుడూ ఒకే చోట ఉండదు. దీని అవసరం తీరిన తర్వాత కూడా శరీరంలోని జన్యువులను ఎడిటింగ్ చేస్తూ ఉంటుంది. దీంతో రోగ నిరోధక శక్తికి నష్టం వాటిల్లుతుంది. ఈ సవాల్‌కు పరిష్కారంగా శాస్త్రవేత్తలు కొత్త సీఆర్ఐఎస్‌పీఆర్ విధానాన్ని తయారుచేశారు. సిరల ద్వారా దీనిని రోగి శరీరంలోకి పంపిస్తారు. వేడి ద్వారా యాక్టివేట్ అయ్యేలా దీనిని రూపొందించారు. అల్ట్రాసౌండ్ ద్వారా వేడిని కలిగించి ఈ సీఆర్ఐఎస్‌పీఆర్‌ను యాక్టివేట్ చేసి జీన్ ఎడిటింగ్ చేస్తారు. కొన్ని రోజుల తర్వాత ఇది దానికదే పని చేయడం ఆగిపోతుంది. తద్వారా రోగ నిరోధక శక్తిపై ప్రతికూల ప్రభావం ఉండదు. కావాల్సిన ప్పుడు అల్ట్రాసౌండ్ ద్వారా మళ్లీ సీఆర్ఐఎస్‌పీఆర్‌ను యాక్టివేట్ చేయొచ్చు. దీని ద్వారా శరీరంలో ఎక్కడ అవసరం అయితే అక్కడ చికిత్స అందించవచ్చని చెప్తున్నారు.




## మళ్లీ 80 వేలపైకి పసిడి

న్యూఢిల్లీ: బంగారం ధరలు మళ్లీ పుంజుకుంటున్నాయి. ఆభరణాల వర్తకులు, స్టాకిస్ట్‌లు అత్యధికంగా కొనుగోళ్లు జరుపుతుండటంతో బంగారం మళ్లీ 80 వేల పైకి చేరుకున్నదని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది. ఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం ధర రూ.620 ఎగబాకి మూడు వారాల గరిష్ఠ స్థాయి రూ.80,400 పలికింది. అంతకుముందు ఇది రూ.79, 780గా ఉన్నది. 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర 80 వేలకు చేరుకున్నది. బంగారంతోపాటు వెండి పరుగులు పెట్టింది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడంతో కిలో వెండి ఏకంగా రూ.1,450 పెరిగి నెల గరిష్ఠ స్థాయి రూ.96,300కి చేరుకున్నది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 2,700 డాలర్లకు చేరుకోవడం వల్లనే దేశీయంగా ధరలు పెరుగుతున్నాయని వర్తకులు వెల్లడించారు.




## 'న్యూ ఇయర్ వెల్కమ్ ప్లాన్'

హైదరాబాద్: టెలికం దిగ్గజం రిలయన్స్ జియో..నూతన సంవత్సరం 2025 సందర్భంగా ప్రత్యేక ఆఫర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. వచ్చే నెల 11 వరకు అందుబాటులో ఉండనున్న ఈ ప్రత్యేక రీచార్జ్ ప్లాన్‌తో వినియోగదారులు భారీగా ప్రయోజనాలు పొందవచ్చునని తెలిపింది. రూ.2,025 పేరుతో ప్రకటించిన ఈ ప్లాన్ 200 రోజుల పాటు అన్‌లిమిటెడ్ 5జీ సేవలు, రోజుకు 2.5 జీబీ డాటా చొప్పున 500 జీబీ డాటా, అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్-ఎస్ఎంఎస్‌లు, దీంతోపాటు రూ.2,150 పార్టనర్ కూపన్ల రూపంలో ప్రయోజనాలు పొందవచ్చునని తెలిపింది. వీటిలో ఆజియోలో రూ.2,500 లేదా అంతకంటే ఎక్కువ కొనుగోలుపై రూ.500 కూపన్‌తోపాటు రూ.499 స్విగ్గీ ఆర్డర్‌పై రూ.150 తగ్గింపు, ఈజ్ మై ట్రిప్‌పై రూ.1,500 తగ్గింపును పొందవచ్చునని తెలిపింది.




## టయోటా కమ్రీ నయా వెర్షన్ ప్రారంభ ధర రూ.48 లక్షలు

న్యూఢిల్లీ : ఆటోమొబైల్ దిగ్గజాల్లో ఒకటైన టయోటా..దేశీయ మార్కెట్లోకి మరో మాడల్‌ను విడుదల చేసింది. 2025 టయోటా కమ్రీ నయా వెర్షన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ కారు ధర రూ.48 లక్షలుగా నిర్ణయించింది. డిజైన్, అప్‌గ్రేడ్ ఫీచర్లతో తీర్చిదిద్దిన ఈ మాడల్ స్కోడాకు చెందిన మాడల్‌కు పోటీగా విడుదల చేసింది. 12.3 ఇంచుల టచ్‌స్క్రీన్, వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో, యాపిల్ కార్‌ప్లే, యూఎస్‌బీ, సీ-టైప్ చార్జింగ్ పాయింట్స్, వైర్‌లెస్ చార్జింగ్, జేబీఎల్ 9 స్పీకర్ ఆడియో సిస్టమ్, 4జీ కనెక్టివిటీతో వై-ఫై, 2.5 లీటర్ల హైబ్రిడ్ ఇంజిన్‌తో తయారు చేసింది.

## వరుసగా రెండో రోజూ ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్స్

దేశీయ స్టాక్ మార్కెట్‌లు వరుసగా రెండో రోజూ ఫ్లాట్‌గా ముగిశాయి. బుధవారం ఉదయం స్వల్ప లాభాల్లో ప్రారంభమైన మార్కెట్‌లు రోజంతా తీవ్ర ఒడిదొడుకులకు లోనయ్యాయి. ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లలో కొనుగోళ్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్డీఎఫ్‌సీ బ్యాంక్, ఎస్‌బీఐలో విక్రయాలు స్టాక్ మార్కెట్ సూచీలపై ఒత్తిడి తెచ్చాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ ఉదయం 81,568 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమైంది. తర్వాత స్వల్ప నష్టాల్లోకి జారుకుని, అనంతరం లాభాల్లోకి వచ్చింది. ఇంట్రాడేలో 81,742 పాయింట్ల గరిష్ఠ స్థాయిని తాకింది. చివరకు 16 పాయింట్ల లాభంతో 81,526 వద్ద ముగిసింది. నిఫ్టీ 31.75 పాయింట్ల లాభంతో 24,641 వద్ద స్థిరపడింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 84.84 గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, బజాజ్ ఫిన్‌సర్వ్, ఏషియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, ఇన్ఫోసిస్ మారుతీ సుజుకీ, భారతీ ఎయిర్‌టెల్ షేర్‌లు లాభపడ్డాయి. జేఎస్‌డబ్ల్యూ స్టీల్, అదానీ పోర్ట్స్, ఎన్టీపీసీ, ఎస్‌బీఐ, రిలయన్స్ ఇండస్ట్రీస్, టెక్ మహీంద్రా షేర్స్ నష్టాలు మూటగట్టుకున్నాయి.



# తగ్గుతున్న బిజినెస్ యాక్టివిటీ



న్యూఢిల్లీ : దేశీయ సేవా రంగ కార్యకలాపాలు గత నెలలో దారుణంగా పడిపోయాయి. 10 నెలల కనిష్ఠానికి దిగజారినట్టు శుక్రవారం విడుదలైన హెచ్ఎస్‌బీసీ ఇండియా సర్వీసెస్ బిజినెస్ యాక్టివిటీ ఇండెక్స్ నెలవారీ సర్వేలో తేలింది. ఆగస్టులో ఈ సూచీ 60.9గా ఉంటే.. సెప్టెంబర్‌లో 57.7కే పరిమితమైంది. గత ఏడాది నవంబర్ తర్వాత ఈ స్థాయిలో గణాంకాలు పతనం కావడం ఇదే తొలిసారి.గత నెల కొత్తగా జరిగే వ్యాపార కార్యకలాపాలు బాగా తగ్గుముఖం పట్టాయని, అంతర్జాతీయ అమ్మకాలు సైతం పడిపోయాయని, ఉత్పాదకత కూడా క్షీణించిం దని ఈ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ (పీఎంఐ)లో స్పష్టమైంది. అందుకే ఈ ఏడాదిలో మొదటిసారి 60 కంటే తక్కువకు స్కోర్ దిగజారినట్టు హెచ్ఎస్‌బీసీ ఇం డియా ప్రధాన ఆర్థికవేత్త ప్రంజుల్ భండారి చెప్పారు. మార్కెట్‌లో తీవ్రమైన పోటీ, ధరల ఒత్తిళ్లు, వినియోగదారుల ప్రాధాన్యతలో మార్పులు వంటివి ఇండెక్స్ వృద్ధిలో పతనానికి కారణమైనట్టు ఈ సందర్భం గా ఆయన అభిప్రాయపడ్డారు.పీఎంఐ తాజా గణాంకాలు భారతీయ తయారీ రంగంలో నెలకొన్న ప్రమాదకర పరిస్థితులకు అద్దం పడుతున్నాయి. దేశంలోకి పెరుగుతున్న దిగుమతుల కారణంగా ఇప్పటికే స్థానికంగా ఉత్పాదకత పడిపోతు న్నది. ఇక కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన 'మేక్ ఇన్ ఇండియా'తో ఒనగూరిందేమీ లేదని ఇటీవల విడుదలైన గణాంకాలే తేల్చాయి. ఈ క్రమంలో దిగుమతుల్ని తగ్గించి, ఎగుమతుల్ని పెంచే దిశగా అడుగులు పడకపోతే భారీ మూల్యమే చెల్లించుకోవాల్సి వస్తుందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**చైనాతో జాగ్రత్తగా ఉండాల్సిందే**

పొరుగు దేశం చైనాతో పెరుగుతున్న వాణిజ్య లోటుపైనా ఇండస్ట్రీ నుంచి అభ్యంతరాలు వ్యక్తమవు తున్నాయి. దేశీయ మార్కెట్‌లో చైనా కంపెనీల వ్యాపార కార్యకలాపాలు చాప కింద నీరులా విస్తరిస్తుండటం ఇప్పుడు భారత ఆర్థిక వ్యవస్థకు పొంచి ఉన్న ప్రధాన ముప్పుగా వారు అభివర్ణిస్తున్నారు. కొన్ని రంగాల్లోకి చైనా కంపెనీల రాకను అడ్డుకుంటున్నప్పటికీ.. ఇతర మార్గాల ద్వారా అక్కడి మూలాలున్న సంస్థలు భారత్ లోకి ప్రవేశిస్తూనే ఉండటం ఆందోళనకరంగా తయారైంది. దేశీయ స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో చైనా సంస్థలదే హవా అన్న విషయం తెలిసిందే. గృహోపకరణాలు, ఇతర డిజిటల్ పరికరాలు, ఆటో రంగంలోనూ ఆ దేశ ఆనవాళ్లు స్పష్టంగా కనిపిసు_ న్నాయి. దీంతో దేశీయంగా తయారీ బలపడేలా మోదీ సర్కారు ప్రభావవంతమైన చర్యలు తీసుకోవాలని, ప్రోత్సాహకాలు, రాయితీలు అందిస్తే త్వరితగతిన మెరుగైన ఫలితాలను సాధించవచ్చునీ మెజారిటీ నిపుణులు చెప్తున్నారు. ప్రస్తుత మందగనం వేళ ఇది చాలా అవసరమని అంటున్నారు.





# ఈసారి వృద్ధి 6.5 శాతమే

### భారత జీడీపీ అంచనాల్ని తగ్గించిన ఏడీబీ
### దేశ, విదేశీ ప్రతికూల పరిస్థితుల దెబ్బ

న్యూఢిల్లీ: భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు అంచనాకు ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఏడీబీ) కోత పెట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) దేశ జీడీపీ వృద్ధి 6.5 శాతానికే పరిమితం కావచ్చని బుధవారం పేర్కొన్నది. గతంతో పోల్చితే ఈ అంచనా అర శాతం తక్కువ కావడం గమనార్హం. మునుపు ఈ ఆర్థిక సంవత్సరం భారత్ జీడీపీ 7 శాతం వృద్ధి చెందగలదని అంచనా వేసింది మరి. ఈ మేరకు ఏషియన్ డెవలప్‌మెంట్ ఔట్‌లుక్ (ఏడీవో) తాజా ఎడిషన్‌లో ఏడీబీ స్పందించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కూడా దేశ జీడీపీ అంచనాల్ని భారీగా తగ్గించిన విషయం తెలిసిందే. ఈసారి 7.2 శాతం కాదు 6.6 శాతమేనన్నది. అంతేగాక ఈ ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యోల్బణం అంచనాను సైతం 4.8 శాతానికి పెంచింది. మందగించిన ఆర్థిక పరిస్థితులు, అధిక ఆహారోత్పత్తుల ధరలే కారణమని వివరించింది. ఈ నేపథ్యంలో ఏడీబీ అంచనాలు మిక్కిలి ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నాయి.

**వచ్చేసారీ నిరాశే**

వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను దేశ జీడీపీ వృద్ధిరేటు అంచనాల్ని సైతం ఏడీబీ తగ్గించేసింది. 7 శాతానికి మించి నమోదు కాకపోవచ్చన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చింది. గతంలో 7.2 శాతం వృద్ధిరేటు ఉండొచ్చని అంచనా వేసిన సంగతి విదితమే. అలాగే ఆసియా-పసిఫిక్ దేశాల జీడీపీ కూడా 4.9 శాతానికి తగ్గవచ్చన్నది. సెప్టెంబర్‌లో దీన్ని 5 శాతంగా అంచనా వేసింది. కాగా, ఈ జూలై-సెప్టెంబర్‌లో భారత జీడీపీ వృద్ధి 7 త్రైమాసికాల కనిష్ఠాన్ని తాకుతూ 5.4 శాతం వద్దే నిలిచింది. నిజానికి ఆర్బీఐ అంచనా 7 శాతంగా ఉన్నది. మరోవైపు ఎస్అండ్‌పీ తదితర గ్లోబల్ రేటింగ్ ఏజెన్సీలు కూడా భారత జీడీపీ వృద్ధి అంచనాలకు కత్తెర వేస్తున్నాయి.

**ఇదీ సంగతి..**

ఈసారైనా.. వచ్చేసారైనా దేశ జీడీపీ వృద్ధి తగ్గిపోవచ్చని అంచనా వేయడానికి కారణం ప్రైవేట్ పెట్టుబడులు, హౌజింగ్ డిమాండ్‌లో ఆశించిన స్థాయిలో ప్రగతి లేకపోవడమేనని ఏడీబీ ఈ సందర్భంగా తెలియజేసింది. అమెరికా వాణిజ్యం, ఆ దేశ ఆర్థిక వ్యవస్థ, దాని వలస విధానాల్లో చోటుచేసుకోబోయే మార్పులూ.. భారత్‌కు ప్రతికూలంగా మారవచ్చని ఏడీబీ అభిప్రాయపడింది. వచ్చే ఏడాది జనవరిలో అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టనున్నది తెలిసిందే. ఇక అభివృద్ధి చెందుతున్న ఆసియా దేశాలతోపాటు, పసిఫిక్ దేశాల్లో ఎగసిపడుతున్న ద్రవ్యోల్బణం కూడా జీడీపీ వృద్ధికి అవరోధమేనని ఏడీబీ తమ తాజా రిపోర్ట్‌లో వ్యాఖ్యానించింది. అయితే ఖరీఫ్‌లో పంట దిగుబడి పెరిగితే ద్రవ్యోల్బణం శాంతించవచ్చని, బ్రెంట్ ముడిచమురు ధరలూ తక్కువగానే ఉంటే భారత్‌కు లాభిస్తుందన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చింది.




## విశ్వాసం..వృద్ధి.. స్థిరత్వం వీటిపైనే నా దృష్టి

### ఆర్బీఐ కొత్త గవర్నర్ మల్హోత్రా

ముంబై : నమ్మకం, వృద్ధి, స్థిరత్వంపై ప్రధానంగా దృష్టి పెడుతానని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కొత్త గవర్నర్ సంజయ్ మల్హోత్రా ప్రమాణం చేశారు. బుధవారం ఉదయం 10 గంటలకు ఆయన ఆర్బీఐకి 26వ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆయన వెంట డిప్యూటీ గవర్నర్లు ఎం రాజేశ్వర్ రావు, టీ రవి శంకర్, స్వామినాథన్ జే కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. దేశ ప్రజల ప్రయోజనాలకే పెద్దపీట వేస్తానని మాటిస్తున్నట్టు చెప్పారు. 'నిత్యం భౌగోళిక ఉద్రిక్తతలు, వాతావరణ మార్పులు, రాజకీయ అనిశ్చిత పరిస్థితులున్న ప్రపంచంలో ప్రస్తుతం మనం ఉన్నాం. ఈ క్రమంలో సవాళ్లను ఎదుర్కోవడానికి ఆర్బీఐ అప్రమత్తంగా, చురుగ్గా ఉండాల్సిన అవసరం ఉన్నది' అని అన్నారు. అలాగే దేశ ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించడం అన్నది పెద్ద బాధ్యతగా పేర్కొన్నారు.

**సంక్లిష్ట సమయం..**

దేశ జీడీపీ వృద్ధిరేటు 7 త్రైమాసికాల కనిష్ఠానికి పతనం కావడం, డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలకు నష్టపోతుండటం, ఆమోదయోగ్య పరిమితిని మించి ద్రవ్యోల్బణం విజృంభిస్తుండటం, దేశీయ ఫారెక్స్ రిజర్వులు క్రమేణా క్షీణిస్తుండటం వంటి సంక్లిష్ట పరిస్థితుల్లో ఆర్బీఐ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా వచ్చారు. దీంతో ఆయనకు ఈ బాధ్యత కత్తిమీద సామే అనడంలో సందేహం లేదు.

**ఫిబ్రవరిలో తొలి ద్రవ్యసమీక్ష**

ఆర్బీఐ నూతన గవర్నర్ సంజయ్ మల్హోత్రా అధ్యక్షతన తొలి ద్రవ్యసమీక్ష వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరుగనున్నది. ద్రవ్యోల్బణం దృష్ట్యా గత ఏడాది ఏప్రిల్ నుంచి రెపోరేటును గరిష్ఠంగా 6.5 శాతం వద్దే ఆర్బీఐ ఉంచుతూ వస్తున్న సంగతి విదితమే. కాగా, వడ్డీరేట్లు ఇప్పట్లో తగ్గే వీల్లేదని యాక్సిస్ బ్యాంక్ ప్రధాన ఆర్థికవేత్త నీల్‌కాంత్ మిశ్రా అంటున్నారు. రాబోయే ద్రవ్యసమీక్షలోనేగాక, వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26) మొత్తంగా కూడా రెపోరేటు తగ్గకపోవచ్చనే చెప్తున్నారు. ఇందుకు కారణం ద్రవ్యోల్బణమేనని ఆయన పేర్కొంటున్నారు.



ఆర్యోగ్యకరమైన ఎముకలు, పళ్లు, మెరుగైన రోగనిరోధక శక్తి సహా పలు శారీరక విధులు నిర్వర్తించేందుకు విటమిన్ డీ అత్యంత కీలకం. సూర్యరశ్మి తగిలినప్పుడు మన శరీరం సహజంగానే విటమిన్ డీని తయారుచేసుకుంటాయి. కొన్ని ఆహార పదార్థాలు, సప్లిమెంట్స్ ద్వారా కూడా విటమిన్ డీని పొందవచ్చు. క్యాల్షియంను శరీరం సరిగ్గా సంగ్రహించాలంటే విటమిన్ డీ అత్యంత అవసరం.ఎండకు ఎక్స్‌పోజ్ కానివారు, ఎత్తైన ప్రాంతాల్లో ఉండేవారు, విటమిన్ డీ అధికంగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోని వారిలో విటమిన్ డీ లోపం తలెత్తుతుంది. విటమిన్ డీ లోపంతో బాధపడేవారు వైద్యుల సలహా మేరకు విటమిన్ డీ సప్లిమెంట్స్‌ను తీసుకోవాలి. ఇక విటమిన్ డీ సప్లిమెంట్స్ తీసుకోవడం ద్వారా ఎముకల ఆరోగ్యం మెరుగవుతుంది.విటమిన్ డీ లోపిస్తే శరీరం తగినంత క్యాల్షియంను గ్రహించని కారణంగా ఎముకలు బలహీనమవుతాయి. విటమిన్ డీ ఎముకల సాంద్రత, బలాన్ని పెంచి ఆస్టియోపోరోసిస్, ఫ్రాక్చర్‌ల వంటి వాటిని నిరోధిస్తుంది. విటమిన్ డీ తగినంతగా ఉంటే రోగనిరోధక శక్తి మెరుగవుతుంది. ఇమ్యూనిటీ పెరగడం ద్వారా కోల్డ్, ఫ్లూ, ఇన్ఫెక్షన్స్ వంటి ముప్పు తగ్గుతుంది. ఇక విటమిన్ డీ సప్లిమెంట్స్ ద్వారా చేకకూరే ప్రయోజనాలు పరిశీలిస్తే..ఎముకల ఆరోగ్యం,రోగనిరోధక శక్తి మెరుగుదల,భావోద్వేగాల నియంత్రణ,గుండె ఆరోగ్యం, కండరాల పనితీరు మెరుగు,బరువు నియంత్రణ,మధుమేహ ముప్పునకు చెక్,,మెదడు ఆరోగ్యం మెరుగు,చర్మ సంరక్షణ

# మన తిసుకునే ఆహారం మంచిదేనా..?



ఆహారంలో పోషకాలు ఉండటం చాలా అవసరం. తేలికపాటి అల్పాహారం ఆరోగ్యాన్ని ఇస్తుంది. మధ్యాహ్న భోజనం పప్పు, కూరలతో నిండుగా ఉండాలి. ఓ మోస్తరుగా రాత్రి డిన్నర్ ప్లాన్ చేసుకోవాలి. ఇవన్నీ మాకు తెలుసులే అంటారా! మంచిదే!! కానీ, ఈ పోషకాలు ఏ సమయంలోగా తీసుకోవాలో తెలిసినప్పుడే ఆరోగ్యానికి శ్రీరామ రక్ష అని గుర్తుంచుకోండి.

**టైమ్‌కు టిఫిన్**

రోజులో అల్పాహారం చాలా ముఖ్యమైన భాగం. సుదీర్ఘ సమయం తర్వాత తీసుకునే ఆహారమిది. బ్రేక్‌ఫాస్ట్ సరిగ్గా ఉంటేనే శరీరం ఆ రోజు పనికి ఉత్సాహంగా సిద్ధమవుతుంది. ఉదయం నిద్ర లేచిన తర్వాత గంటలోపు అల్పాహారం తీసుకోవడం చాలా మంచిది. సమయం ప్రకారం.. ఉదయం 7 నుంచి 8 గంటల మధ్య టిఫిన్ చేయాలి. అప్పుడే అది ఒంట బడుతుంది. ఎప్పుడైనా ఆలస్యమైతే ఓకే! ఎట్టి పరిస్థితిల్లోనూ ఉదయం పది గంటల లోపు బ్రేక్ ఫాస్ట్ ముగించాలని గుర్తుంచుకోండి. బ్రేక్‌ఫాస్ట్‌లో కాయగూరలు, పండ్లు ఉండేలా చూసుకోవాలి. ప్రొటీన్లు సమృద్ధిగా అందాలి.

**లంచ్ బెల్**

అల్పాహారం తీసుకున్న నాలుగు గంటల తర్వాత భోజనానికి సరైన సమయం. ఇంకా చెప్పాలంటే మధ్యాహ్నం 12 నుంచి 1.30 గంటల మధ్య భోజనం చేయాలి. ఆ సమయంలో శరీరం మంచి ఆకలి మీద ఉంటుంది. అప్పుడు తినే ప్రతి ముద్దా%ఔ% శరీరానికి శక్తినిస్తుంది. భోజనంలో కూరగాయలు, లీన్ ప్రొటీన్స్, కాంప్లెక్స్ పిండిపదార్థాలు ఉండేలా చూసుకోవాలి.

**డిన్నర్ విన్నర్**

రాత్రి నిద్రకు ఉపక్రమించడానికి రెండు గంటల ముందు డిన్నర్ చేసేలా చూసుకోవాలి. చీకటి పడినప్పుడు శరీర గడియారం చురుగ్గా మారుతుంది. మెలటోనిన్ స్థాయులు పెరుగుతాయి. పాంక్రియాస్ కార్యాచరణ కూడా తగ్గుతుంది. పడుకోవడానికి పది నిమిషాల ముందు భోజనం చేస్తే%ఔ% రక్తంలో చక్కెర పెరుగుతుంది. జీవక్రియలు కూడా మందకొడిగా సాగుతాయి. ఇది అధిక బరువుకు కారణం అవుతుంది. అందుకే, రాత్రి ఏడు నుంచి ఎనిమిది గంటల మధ్య డిన్నర్ చేస్తే.. మీరే విన్నర్.

# వ్యాయామం చేయాల్సిందే మరి..





# ఆరోగ్యానికి ఆహారానికి లింకేంటి

సాధారణంగా పండు ఏదైనా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రకృతి సిద్ధంగా లభ్యమయ్యే పండువల్ల ప్రయోజనాలే ఎక్కువగా ఉంటాయి. అయితే ఈ ప్రయోజనాలు కొన్ని పండ్లలో ఎక్కువగా, కొన్ని పండ్లలో తక్కువగా ఉంటాయి. ఇలా ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు ఉండే పండ్లలో పంపర పనస ఒకటి. ఈ పంపర పనస పండు అచ్చం బత్తాయిని పోలి, పరిమాణంలో కొంత పెద్దగా ఉంటుంది. పండు లోపల నిమ్మ, నారింజ, బత్తాయిలాగానే తొనలు ఉంటాయి. సిట్రస్ జాతికి చెందిన ఈ పండు కలర్ ఫుల్‌గా కనిపించడమే కాకుండా మంచి ఆరోగ్య లక్షణాలను కూడా కలిగి ఉంది. పంపర పనస పండుతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం

**రోగ నిరోధక శక్తి వృద్ధి**

పంపర పనసలో విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. కాబట్టి ఈ పండు తినడంవల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. తరచూ ఈ పండును తింటుంటే అనారోగ్యాలు దరిచేరవు.

**గుండెకు మేలు**

పంపర పనసలో పొటాషియం, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సాయపడుతుంది. రక్తపోటు అదుపులో ఉంటే గుండె సంబంధ సమస్యలు సహజగానే అదుపులో ఉంటాయి. ఇక ఈ పండులోని ఫైబర్ కంటెంట్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండెపోటు ప్రమాదాన్ని నియంత్రిస్తుంది.

**జీర్ణశక్తి మెరుగు**

జీర్ణక్రియకు సాయపడే జీర్ణ ఎంజైమ్‌లు కూడా పంపర పనసలో పుష్కలంగా ఉంటాయి. కాబట్టి ఈ పండు తరచూ తీసుకుంటే జీర్ణశక్తి మెరుగుపడుతుంది. ఈ పండులోని ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారిస్తుంది. ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. .

పంపర పనస రుచిలో తియ్యగా ఉన్నప్పటికీ దీనిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. కొవ్వు తక్కువ, ఫైబర్ ఎక్కువ ఉంటుంది. తీపి తినాలనే వారికి ఇది తృప్తిని ఇస్తుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది. బరువు తగ్గాలని అనుకునేవారు తీసుకుంటే మంచి ప్రయోజనాలు ఉంటాయి.

**విరాట్, అనుష్కాశర్మ ఫిట్‌నెస్‌పై ఏదైనా పోస్ట్ పెడితే చాలు.. కోట్లల్లో వ్యూస్, లక్షల్లో కామెంట్స్ వచ్చిపడతాయి. వాళ్లు సెలెబ్రిటీలే కావొచ్చు! అంతకన్నా.. వాళ్లలా నాజూకుగా ఉండాలని అందరి తపన. ఫిట్‌నెస్‌ని కాపాడుకోవడం కోసం వాళ్లిద్దరూ ఏం చేస్తున్నారా? అనే కుతూహలం!! కానీ, ఎంతమంది కపుల్స్ విరుష్క జంటలా కలిసి కసరత్తులు చేస్తున్నారు? కలిసి జీవితం పంచుకుంటున్న ఆలుమగలు ఒక్కటిగా ఫిట్‌నెస్ కాపాడుకోవడంపై ఎందుకు దృష్టిసారించడం లేదు? సంసారం సరదాగా సాగాలన్నా, దాంపత్య సుఖం పరిపూర్ణంగా అనుభవించాలన్నా.. మీరు ఫిటో కపుల్స్ జాబితాలో చేరిపోవాల్సిందే! అదేనండి.. ఫిట్ కపుల్స్ అన్నమాట. ఇప్పుడిదో కొత్త ట్రెండ్. 'లవ్.. స్వెట్.. రిప్స్' అంటూ రిలేషన్‌షిప్ గోల్స్‌ని కొత్తగా సెట్ చేసుకుంటున్నారు. భాగస్వామితో కలిసి వర్కవుట్స్ చేస్తున్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందించుకునేందుకు ట్రెండీగా ముందుకొస్తున్నారు!!**

# ఫిటో కపుల్స్ అవ్వండి..



భర్త ఫిట్‌నెస్ ఫ్రీక్ అయితే.. కచ్చితంగా భార్య కూడా అలానే ఉండాలని కోరుకోవడం సహజం. నాజూగ్గా ఉన్న భార్య.. తన భర్త పొట్టలేకుండా ఫిట్‌గా ఉండాలని అనుకోవడమూ కామనే! కానీ, భాగస్వామి అందుకు విరుద్ధంగా ఉంటే? పార్ట్‌నర్ నిరాశ చెందకుండా ఉండలేరు. నేటి తరం తమ మధ్య ఇలాంటి గ్యాప్ రావొద్దని కోరుకుంటున్నది. పెళ్లయి ఏండ్లు గడుస్తున్నా.. పిల్లలు పుట్టినా ఫర్వాలేదు.. 'లెట్స్ ఫిట్ టుగెదర్' అంటూ పార్ట్‌నర్‌కి చాలెంజ్ చేస్తున్నారు. సెలెబ్రిటీలే కాదు.. మనం ఎందుకు ఫిట్‌నెస్ ఫ్రీక్స్‌గా ఉండకూడదని సోషల్ మీడియాలో సందడి చేస్తున్నారు. జంటలుగా జిమ్ అనుభవాల్ని పంచుకుంటున్నారు. తమ భాగస్వామి ఫిట్‌గా ఉండాలని కోరుకుంటూనే.. తామూ హాట్‌గా కనిపించేందుకు మగువలు ఆసక్తి చూపుతున్నారు.

**టచ్ గురూ..**

రిలేషన్‌లో ఉన్నా.. పెళ్లి చేసుకున్నా%ఔ% ఇరువురికీ కామన్‌గా కొన్ని గోల్స్ ఉంటాయి. సేవింగ్స్ చేయాలి.. కారు కొనుక్కోవాలి.. అవుట్ డోర్ ట్రిప్ వెళ్లాలి.. ఇలా భవిష్యత్తు ప్రణాళికలు వేసుకుంటారు. ఇప్పుడీ ప్లానింగ్‌లో 'ఫిట్‌నెస్' కూడా ప్రధానాంశంగా మారింది. ఈ నెలలో ఇన్ని కిలోలు తగ్గాలంటూ 'చెక్ లిస్ట్' పెట్టుకుంటున్నాయి యంగ్ కపుల్స్. ఇన్ని కేలరీలు తగ్గించాలని.. భాగస్వామితో పోటీ పడుతున్నారు. 'రిలేషన్‌షిప్ గోల్స్'లో తగ్గేదే లేదంటూ భర్తని ప్రోత్సహిస్తూ.. కంప్లీట్ ఉమెన్‌గా సంతృప్తికరమైన జీవనశైలిని అలవర్చుకుంటున్నారు మహిళలు. ఇదే విషయంపై ఫిట్‌నెస్ నిపుణులు ఏం చెబుతున్నారంటే.. 'కపుల్స్ కలిసి వర్కవుట్ చేయడం వల్ల చాలా ప్రయోజనాలు ఉంటాయి. భార్యాభర్తల మధ్య చక్కని అవగాహన ఏర్పడుతుంది. కొత్త ప్రేమ చిగురిస్తుంది. ఒకరినొకరు అర్థం చేసుకునే వైఖరి కూడా అలవడుతుంది. అంతేకాదు. ఆడుతూపాడుతూ కసరత్తులు చేసే క్రమంలో జరిగే టచ్చింగులు హగ్గింగులకు దారితీస్తాయి, తద్వారా కొత్త అను'రాగం' పల్లవిస్తుందని' విశ్లేషిస్తున్నారు. జంటలు కలిసి వ్యాయామం చేయడం ద్వారా ఎండార్ఫిన్, డోపమైన్ లాంటి హార్మోన్లు విడుదల అవుతాయి. కలిసి ఎక్సర్‌సైజులు చేసే క్రమంలో అడ్రినల్ గ్రంథి ప్రేరేపిత మవుతుంది. ఆ సమయంలో కలిగే మూడ్స్‌ను రోజంతా ఉంచుతుంది. అంతేకాదు కలిసి చేసే సాధనలు.. జ్ఞాపకశక్తిని కూడా పెంచుతాయని సైకోథెరపిస్టులు చెబుతున్నారు.

**ఎడబాటుకు విరుగుడు**

నయా జనరేషన్ రిలేషన్‌లో ఉన్నా, మూడుముళ్లతో ఒక్కటైనా.. కొంతకాలానికే ఒకరికొకరు బోర్ కొట్టేస్తున్నారు. దానికి కారణం రొటీన్ లైఫ్! ఈ రోజుల్లో ఆలుమగలు ఇద్దరూ ఉద్యోగాలు చేస్తుండటంతో.. ప్రైవసీకి పెద్ద ఆపదొచ్చిపడింది. యాంత్రికంగా బతికేస్తున్నారు. భార్య కౌగిలి కోరుకున్న భర్త వారాంతం వరకు వెయిట్ చేయాల్సి వస్తున్నది. భర్త ముద్దు ఆశించే భార్య పరిస్థితీ అలాగే ఉంటున్నది. ఈ ఎడబాటుకు విరుగుడు జంటగా ఫిట్‌నెస్ మంత్రాన్ని ఉపాసించడమే! ఓ అరగంట ఇద్దరూ కలిసి కసరత్తులు చేస్తే రోజంతా కిక్ వస్తుంది. గదిలో ఓ మూలన ఉన్న ట్రెడ్‌మిల్‌పై చెమటలు కక్కేలా పరుగులు తీస్తే శారీరకంగా సత్తువ వస్తుందంతే! అదే అరగంట పార్ట్‌నర్‌తో కలిసి జాలీగా జాగింగ్ చేస్తే ఒక్క టికెట్ మీద రెండు హిట్ సినిమాలు చూసిన అనుభూతి కలుగుతుంది. వర్కవుట్స్ చేసే క్రమంలో మాటల్లో చెప్పలేని మతలబులెన్నో అసంకల్పితంగా జరిగిపోతాయి. భార్య పుష్ అప్స్ చేస్తుంటే.. భర్త ఆమెకు సపోర్ట్ చేస్తాడు. భర్త బస్కీలు తీస్తుంటే.. భార్య అతగాడి భుజాలపై చేతులేసి లేవదీసే సీను.. రకరకాల పాజిటివ్ హార్మోన్స్‌ను పుట్టిస్తుంది. ఇలా రోజుకో గంటపాటు వ్యాయామ పర్వం సలపగలిగితే.. అనారోగ్యం సలుపుడు ఉండదు.

**ఫుల్‌స్టాప్ పడొద్దు**

పెండ్లయిపోయింది జాబ్ చేస్తున్నాం.. పిల్లలు కూడా పుట్టేశారు ఇంకా మనం స్లిమ్‌గా, ఫిట్‌గా ఉండి చేసేదేముంది? అని నిన్నటి తరం ఆలోచనకు స్వస్తి పలకండి. మారుతున్న కాలానికి తగ్గట్టు అప్‌డేట్ అవ్వాలి. ఫిట్‌నెస్ విషయంలో మీ పిల్లలకు స్ఫూర్తిగా ఉండాలి. ఆరోగ్యంగా ఉండటంతోపాటు ఫిట్‌గా కనిపించడం కూడా ఈ రోజుల్లో చాలా అవసరం. కార్పొరేట్ కొలువుల్లో అంచెలంచెలుగా ఎదగాలంటే తెలివితేటలు మాత్రమే ఉంటే సరిపోదు. ఆ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించాలంటే శారీరకంగా, మానసికంగా ఫిట్‌గా ఉండాలి. పెద్ద పదవి వచ్చేనాటికి 'నా ఒంట్లో శక్తి లేద'ని కుదేలైతే.. ఇన్నాళ్ల సక్సెస్‌ఫుల్ కెరీర్‌కు ఫుల్‌స్టాప్ పడ్డట్టే! అలా కాకూడదూ అంటే.. ఫిట్‌నెస్ పెంపొందించుకోవడం ఒక్కటే మార్గం! ఒంటరిగా చేసే భారీ కసరత్తుల కన్నా, జంటగా చేసే చిన్నచిన్న వర్కవుట్లు ఎక్కువగా వర్కవుట్ అవుతాయని నిపుణుల మాట! మరెందుకు ఆలస్యం.. కపుల్ వర్కవుట్స్‌కు శ్రీకారం చుట్టండి.



## రూట్‌ను వెనక్కి నెట్టేసిన హ్యారీ బ్రూక్.. టెస్టు బ్యాటర్ ర్యాంకింగ్స్‌లో ఫస్ట్

ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్ వచ్చేశాయి. ఇంగ్లండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ ఫస్ట్ ప్లేస్ కొట్టేశాడు. జో రూట్‌ను అతను వెనక్కి నెట్టేశాడు. ఇక బౌలింగ్‌లో ఇండియన్ పేసర్ బుమ్రా నెంబర్ వన్ స్పాట్‌లోనే ఉన్నాడు. ఆల్‌రౌండర్ పాత్రలో రవీంద్ర జడేజా టాప్‌లో ఉన్నాడు. 25 ఏళ్ల బ్రూక్ టెస్టుల్లో 8వ సెంచరీ నమోదు చేశాడు. వెల్లింగ్టన్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్లో తాజాగా అతను సెంచరీ చేశాడు. ఒక్క పాయింట్ తేడాతో రూట్ కన్నా బ్రూక్ మెరుగయ్యాడు. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో బ్రూక్‌కు 898 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. జూలై నుంచి బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో రూట్ ఫస్ట్ ప్లేస్ లో ఉన్నాడు. కేన్ విలియమ్‌సన్‌ను దాటేస్తూ అతను ఆ స్థానానికి వచ్చాడు. టెస్టు బౌలర్ల ర్యాంకింగ్స్‌లో బుమ్రా అగ్రస్థానంలో ఉన్నాడు. 890 రేటింగ్ పాయింట్లతో అతను టాప్‌లో కొనసాగుతున్నాడు. సౌతాఫ్రికా బౌలర్ కగిసో రబడా 856 పాయింట్లతో బుమ్రాకు పోటీ ఇస్తున్నాడు. ఆ తర్వాత స్థానంలో జోష్ హేజిల్‌వుడ్ అన్నాడు. టెస్టు ఆల్‌రౌండర్ ర్యాంకుల్లో రవీంద్ర జడేజా నెంబర్ వన్ స్థానంలో ఉన్నాడు. 415 రేటింగ్ పాయింట్లతో కీలక పాత్ర పోషిస్తున్నాడు. మెహిది హజన్ మీర్జా రెండో స్థానంలో ఉన్నాడు

## విండీస్‌దే వన్డే సిరీస్
## రెండో మ్యాచ్‌లో బంగ్లాపై గెలుపు



వెస్టిండీస్ క్రికెట్ జట్టు ఎట్టకేలకు 10 ఏండ్ల తర్వాత బంగ్లాదేశ్‌పై వన్డే సిరీస్ సొంతం చేసుకుంది. బుధవారం జరిగిన రెండో వన్డేలో విండీస్ 7 వికెట్ల తేడాతో బంగ్లాపై ఘన విజయం సాధించింది. బంగ్లా నిర్దేశించిన 228 పరుగుల లక్ష్యాన్ని విండీస్ 36.5 ఓవర్లలో 230/3 స్కోరు చేసింది. ఓపెనర్ బ్రాండన్ కింగ్(82) అర్ధసెంచరీతో విజృంభించగా, ఎవిన్ లెవిస్(49), కీసి కార్టీ(45) రాణించారు. రానా, హుస్సేన్, అఫీఫ్ ఒక్కో వికెట్ తీశారు. తొలుత జెడెన్ సీల్స్ (4/22) ధాటికి బంగ్లాదేశ్ 45.5 ఓవర్లలో 227 పరుగులకు ఆలౌటైంది. మహ్మదుల్లా(62) అర్ధసెంచరీతో ఆకట్టుకున్నాడు. సీల్స్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

# గాయత్రి, త్రిసా జోడీ ఓటమి



ప్రతిష్ఠాత్మక బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ ఫైనల్స్‌లో భారత యువ జోడీ గాయత్రి గోపీచంద్, త్రిసాజాలీకి శభారంభం దక్కలేదు. బుధవారం జరిగిన మహిళల డబుల్స్ తొలి రౌండ్ పోరులో గాయత్రి గోపీచంద్, త్రిసా జాలీ 22-20, 20-22,14-21తో చైనాకు చెందిన లు షెంగ్ షు, టాన్ నింగ్ ద్వయం చేతిలో ఓటమిపాలైంది. ఆద్యంతం హెూరాహెూరీగా సాగిన పోరులో గాయత్రి, త్రిసా తొలి గేమ్‌ను కైవసం చేసుకుని జోరు కనబరిచారు. కానీ పారిస్ ఒలింపిక్స్ రజత విజేత అయిన షెంగ్ షు, టాన్ నింగ్ అద్భుతంగా పుంజుకుని పోటీలోకి వచ్చారు. నెట్ గేమ్‌తో పాటు కండ్లు చెదిరే స్మాష్‌లతో చెలరేగిన చైనా ద్వయం 17-12తో ఆధిక్యం కనబరిచింది. అయినా వెనుకకు తగ్గని భారత జంట 18-18తో డ్రా చేసినా చివరకు గేమ్‌ను చేజార్చుకున్నారు. మూడో గేమ్‌లో మరింత దూకుడు పెంచిన చైనా షట్లర్లు మ్యాచ్‌ను కైవసం చేసుకున్నారు.

## గుకేశ్, లిరెన్ గేమ్ డ్రా
## ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్



ప్రతిష్ఠాత్మక చెస్ చాంపియన్‌షిప్‌లో దొమ్మరాజు గుకేశ్, డింగ్ లిరెన్ మధ్య డ్రాల పరంపర కొనసాగుతున్నది. బుధవారం ఇద్దరి మధ్య జరిగిన 13వ గేమ్ డ్రాగా ముగిసింది. డిఫెండింగ్ చాంపియన్ లిరెన్‌పై గెలిచేందుకు గుకేశ్ ఆఖరి దాకా ప్రయత్నించినా లాభం లేకపోయింది. లిరెన్‌ను నిలువరించేందుకు ఎత్తుకు పైఎత్తులు వేసిన గుకేశ్ విజయం సాధించలేక 68 ఎత్తుల్లో గేమ్‌ను డ్రా గా ముగించాడు. దీంతో ఇద్దరి స్కోరు ప్రస్తుతం 6.5-6.5 స్కోరుతో సమమైంది. ఆఖరి రౌండ్ విజేతను నిర్ణయించనుంది.

# రోహిత్‌కు బీసీసీఐ షాక్.. సిరీస్ మధ్యలోనే..

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఇప్పుడు టఫ్ టైమ్‌ను ఫేస్ చేస్తున్నాడు. అటు సారథిగా, ఇటు బ్యాటర్‌గా.. రెండింటా అతడు తానేంటో నిరూపించుకోవాల్సిన పరిస్థితి తలెత్తింది. బ్యాక్ టు బ్యాక్ సిరీస్‌ల్లో భారత జట్టు పెర్ఫార్మెన్స్ పడిపోవడం, బ్యాట్స్‌మన్‌గా హిట్‌మ్యాన్ విఫలమవడమే దీనికి కారణం. న్యూజిలాండ్ సిరీస్‌లో మెన్ ఇన్ బ్లూ వైట్‌వాష్ అవడం, ఇటీవల అడిలైడ్ టెస్ట్‌లోనూ ఘోర పరాజయం పాలవడంతో రోహిత్ కెప్టెన్సీ సామర్థ్యంపై ప్రశ్నల వర్షం కురుస్తోంది. ఈ తరుణంలో అతడికి భారత క్రికెట్ బోర్డు షాక్ ఇచ్చింది. అసలే పింక్ బాల్ టెస్ట్‌లో ఓడి కష్టాల్లో పడిన భారత జట్టుకు కూడా ఇది మింగుడుపడని వార్త అనే చెప్పాలి. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలోని మిగతా టెస్టుల్లో పక్కా ఆడతాడని అనుకున్న సీనియర్ పేసర్ మహ్మద్ షమి.. పూర్తి సిరీస్‌కు దూరమవుతాడని సమాచారం. సిరీస్ మధ్యలోకి లేదా కనీసం నాలుగో టెస్ట్‌కల్లా అతడు అందుబాటులో వస్తాడని అంతా అనుకున్నారు. ఇక కంగారూలకు మూడినట్లేనని భావించారు. కానీ ఇది సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. పింక్ బాల్ టెస్ట్ ముగియగానే షమి రాకపై రోహిత్ సానుకూల సంకేతాలు ఇచ్చాడు. అతడి కోసం జట్టు తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయన్నాడు. షమి వస్తే అదిరిపోతుందని చెప్పాడు. అతడి కోసం ఎదురు చూస్తున్నామన్నాడు. కానీ షమి ఆడటం అనుమానంగా మారింది. రెండో టెస్ట్‌లో జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ ఊహించిన రీతిలో రాణించకపోవడం.. కొత్త కుర్రాడు హర్షిత్ రాణా ధారాళంగా పరుగులు ఇచ్చుకోవడం తెలిసిందే. దీంతో షమి రాకతో అంతా మారుతుందని రోహిత్‌తో పాటు అభిమానులు కూడా గంపెడాశలు పెట్టుకున్నారు. అయితే షమి ఫిట్‌నెస్‌పై బీసీసీఐ కంగారు పడుతోందని తెలుస్తోంది. టెస్టుల్లో లాంగ్ స్పెల్స్ వేయగలడా? లేదా? అని సందేహిస్తోందట. అందుకే షమి ఫిట్‌నెస్‌ను ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తోందట. అతడు



ఫుల్‌గా రికవర్ అయ్యాడు.. టెస్టుల్లో ఆడగలడనే ధీమా వచ్చే వరకు ఆసీస్ ఫ్లైట్ ఎక్కించొద్దని భావిస్తోందట. అసలే రెండో టెస్టు ఓటమితో నిరాశలో ఉన్న రోహిత్ అండ్ కోకు ఇది బ్యాడ్ న్యూస్ అనే చెప్పాలి. బీసీసీఐ షాక్‌తో హిట్‌మ్యాన్ మరింత డిజప్పాయింట్ అయ్యాడని క్రికెట్ వర్గాల్లో వినిపిస్తోంది. మరి.. షమి లోటును హిట్‌మ్యాన్ ఎలా భర్తీ చేస్తాడో చూడాలి.



కీర్తి సురేష్ పేరు ఇప్పుడు నెట్టింట్లో యమాగా ట్రెండ్ అవుతోంది. ఆమె పెళ్లి పత్రిక వైరల్ అవుతోంది. ఓ వైపు పెళ్లి, ఇంకో వైపు బాలీవుడ్ డెబ్యూ ప్రాజెక్టులతో డిసెంబర్ మొత్తం సూపర్ బిజీగా ఉన్నారు కీర్తి సురేష్. ఇంతకీ మ్యారేజ్ షాపింగ్ ఎక్కడ చేస్తారంటారా.? కీర్తి సురేష్ పెళ్లి ఈ నెల 12న గోవాలో సన్నిహితుల మధ్య వైభవంగా జరగనుంది. 15 ఏళ్లుగా తనకు పరిచయం ఉన్న మిత్రుడు ఆంటోనీతో ఏడడుగులు వేయడానికి సిద్ధమయ్యారు సిల్వర్‌స్క్రీన్ మహానటి. ఓ వైపు పెళ్లి, ఇంకో వైపు బాలీవుడ్ డెబ్యూ ప్రాజెక్టులతో డిసెంబర్ మొత్తం సూపర్ బిజీగా ఉన్నారు కీర్తి సురేష్. ఇంతకీ మ్యారేజ్ షాపింగ్ ఎక్కడ చేస్తారంటారా.? కీర్తి సురేష్ పెళ్లి ఈ నెల 12న గోవాలో సన్నిహితుల మధ్య వైభవంగా జరగనుంది. 15 ఏళ్లుగా తనకు పరిచయం ఉన్న మిత్రుడు ఆంటోనీతో ఏడడుగులు వేయడానికి సిద్ధమయ్యారు సిల్వర్‌స్క్రీన్ మహానటి. దీపావళి సందర్భంగా తీసుకున్న ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేసి, ఈ విషయాన్ని అనౌన్స్ చేశారు కీర్తి. ఆల్రెడీ మ్యారేజ్ షాపింగ్ మొత్తం కంప్లీట్ చేశారు ఈ బ్యూటీ. బేసిగ్గా ఫ్యాషన్ డిజైనర్ కావడంతో, వెడ్డింగ్‌కి ఓ థీమ్ ప్రకారమే కాస్ట్యూమ్స్ డిజైన్ చేయించారట. అదేంటన్నది ఆ రోజు వరకు సస్పెన్స్ అంటున్నారు మల్లు బ్యూటీ. ప్రస్తుతం చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్నారు మేడమ్ కీర్తి.

## ఎక్కడ చూసిన కీర్తి సురేష్ యమాగా ట్రెండ్.! పెళ్లి, బాలీవుడ్ డెబ్యూ..

## తలైవా ఫాలో అవుతున్న ట్రెండ్ ఇదే.! అదే సెంటిమెంట్‌ను మళ్లీ రిపీట్..

సూపర్ స్టార్ రజనీకాంత్ నార్త్ మార్కెట్ మీద సీరియస్‌గా ఫోకస్ చేస్తున్నారు. అందుకే తన ప్రతీ సినిమాలో నార్త్ స్టార్స్ ఉండేలా చూసుకుంటున్నారు. ఆల్రెడీ చేసిన సినిమాల విషయంలోనే కాదు.ప్రజెంట్ సెట్స్ మీద ఉన్న సినిమాలు, త్వరలో స్టార్ట్ అవ్వబోయే సినిమాల విషయంలోనూ ఇదే ట్రెండ్ ఫాలో అవుతున్నారు తలైవా.అవుట్ అండ్ అవుట్ సౌత్ కమర్షియల్ సినిమాలు చేస్తున్న రజనీకాంత్, తన ప్రతీ సినిమాలో నార్త్ ఫ్లేవర్ ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. చాలా రోజులుగా ఇదే ఫార్ములా కంటిన్యూ చేస్తున్న తలైవా, అప్ కమింగ్ సినిమాల విషయంలోనూ ఇదే సెంటిమెంట్‌ను రిపీట్ చేయాలని ఫిక్స్ అయ్యారు. కాలా, 2.ఓ, పేట, దర్బార్ ఇలా వరుసగా తన ప్రతీ సినిమాలో బాలీవుడ్ స్టార్స్‌నే విలన్‌గా సెలెక్ట్ చేసుకుంటూ వస్తున్నారు





## ఏడాదంతా బిజీ.. విధేయత, ప్రేమను చూపించే పార్ట్నర్ దొరుకుతాడు..

ఎవరో పెట్టిన రాశిఫలాల పోస్టును సామ్ తన ఇన్ స్టా స్టోరీలో పోస్ట్ చేస్తూ అమెన్ అని పెట్టింది. ఇక అందులో చాలా విషయాలే ఉన్నాయి. దీంతో ఇప్పుడు సామ్ చేసిన ఆ పోస్ట్ నెట్టింట చక్కర్లు కొడుతుంది. ఇంతకీ సామ్ షేర్ చేసిన ఆ రాశిఫలాల్లో ఏముందో ఒకసారి చూద్దాం. 'సంవత్సరం మొత్తం బిజీగానే ఉంటారు. ప్రతీ క్రాఫ్టులో మీరు అభివృద్ధి పథంలోనే ముందుకు సాగుతారు. డబ్బులు కూడా బాగానే వస్తాయి. ఆర్థిక స్థిరత్వం ఉంటుంది. మీకు విధేయత, ప్రేమను చూపించే పార్ట్నర్ దొరుకుతాడు. పెద్ద లక్ష్యాలతో ముందుకు ప్రయాణిస్తుంటారు. పలు మార్గాల ద్వారా మీకు అధిక ఆదాయం వస్తుంది. పెద్ద లక్ష్యాలను చేరుకుంటారు. మానసిక, శారీరక ఆరోగ్యం కలుగుతుంది. పిల్లల్ని కనాలనే ఉద్దేశం ఉంటో సంతానం వస్తుంది లేదంటే జాగ్రత్తగా ఉండండి' అంటూ అందులో ఉన్నాయి. అయితే సమంత షేర్ చేసిన రాశిఫలాల్లో వృషభ, కన్య, మకర రాశి ఫలాలు ఉన్నాయి. ఇక సామ్ సినిమాల విషయానికి వస్తే.. చివరిసారిగా ఖుషి చిత్రంలో కనిపించింది. ఇందులో విజయ్ దేవరకొండ హీరోగా నటించిన సంగతి తెలిసిందే. ఈ సినిమా తర్వాత కొన్నాళ్లపాటు సినిమాలకు దూరంగా ఉన్న సామ్.. ఇటీవలే సిటాడెల్ వెబ్ సిరీస్ ద్వారా మరోసారి సినీ ప్రియుల ముందుకు వచ్చింది.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020